నమస్తే తెలంగాణ
రంగారెడ్డి
వాతావరణం
గరిష్ఠం 29°
కనిష్ఠం 14°
శుక్రవారం 5, జనవరి 2018 ntnews.com ntrangareddy.com పేజీలు : 16

- తాటి, ఈత చెట్ల పన్ను రద్దుకు సర్కారు నిర్ణయం
- సరూర్‌నగర్ డివిజన్ నుంచే ఏటా రూ.74లక్షలు చెల్లింపు
- ప్రభుత్వ ప్రకటనతో వేలాది కుటుంబాల్లో సంతోషం
- త్వరలోనే క్లైంబింగ్ మిషన్ల పంపిణీకి ఏర్పాట్లు



కొత్త పురపాలికలపై ఉత్కంఠ..!



తుర్కయాంజాల్ పంచాయతీ కార్యాలయం

"కొత్త మున్సిపాలిటీల ఏర్పాటుపై సందిగ్ధత వీడకపోవడంతో జిల్లాలో ఉత్కంఠ నెలకొంది. నగర శివారు గ్రామపంచాయతీలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేస్తారా? నగర పంచాయతీలుగా గుర్తిస్తారా? అన్నది తేలాల్సి ఉంది. కొత్త మున్సిపాలిటీల ప్రతిపాదనలు ప్రభుత్వానికి చేరినట్లు, రేపో.. మాపో అధికారిక ఉత్తర్వులు జారీ కానున్నట్లు జరుగుతున్న ప్రచారం చర్చనీయాంశమవుతున్నది."

- మేజర్ గ్రామపంచాయతీ అప్‌గ్రేడ్‌పై వీడని సందిగ్ధత
- గ్రేటర్‌లో నగర శివారు పంచాయతీల విలీనానికి మొగ్గు!
- గ్రామీణ జిల్లాలో 5 కొత్త పురపాలికల ఏర్పాటుకు కసరత్తు
- జిల్లా అంతటా విస్తృత చర్చ

(రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ)

15వేల నుంచి 20 వేల జనాభా ప్రాతిపదికన మేజర్ గ్రామ పంచాయతీలను నగర పంచాయతీలుగా అప్‌గ్రేడ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ మార్గదర్శకాల ప్రకారం ప్రాథమిక కసరత్తు తర్వాత జిల్లాలో 12 మేజర్ గ్రామ పంచాయతీలకు పురపాలక హోదా దక్కే అవకాశాలున్నాయి. ఈ జాబితాలో శంషాబాద్, శంకర్‌పల్లి, తుర్కయాంజాల్/రాగన్నగూడ, మణికొండ, నార్సింగి, హైదర్షాకోట్, కిస్మత్‌పురా, మణికొండ, పుప్పాల్‌గూడ, బండ్లగూడ, ఆమనగల్లు, కొత్తూరు గ్రామపంచాయతీలు ఉన్నాయి. కాకపోతే, ఇందులో మెజార్టీ గ్రామపంచాయతీలు హైదరాబాద్ నగరానికి అతిసమీపంలో ఉండడంతో కొత్త

మిగతా 3లో...

చెట్టు పన్నుకు చెల్లు

16

గీత కార్మికులకు మరో వరం

కల్లుగీత కార్మికులు చెల్లించే చెట్టుపన్నును రద్దు చేయాలని టీఆర్‌ఎస్ సర్కారు నిర్ణయించింది. చెట్టుపన్ను ద్వారా ఏటా కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతున్నా.. గీత కార్మికులకు వెసులుబాటు కల్పించాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం. త్వరలోనే అందుకు సంబంధించిన జీవోను జారీ చేయనున్నట్లు అధికార యంత్రాంగం చెప్తుండగా, గీత కార్మికులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. జిల్లాలో ఒక్క తూర్పు డివిజన్ పరిధిలోనే 1.66లక్షల తాటి, ఈతచెట్లు ఉండగా.. పదివేల మందికిపైగా కల్లు గీతపై ఆధారపడి బతుకుతున్నారు. ఏటా రూ.74.53లక్షల పన్ను చెల్లిస్తుండగా.. ఇకపై ఆ మొత్తం వారికి మిగులనున్నది. మరోవైపు క్లైంబింగ్ మిషన్లు అందించి గీతకార్మికుల భద్రతకు భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది.

– ఇబ్రహీంపట్నం, నమస్తేతెలంగాణ



వెంటాడిన మృత్యువు

పెద్దయ్యపల్లి వద్ద రోడ్డుప్రమాదం

షాబాద్ మండలవాసులు ఇద్దరు దుర్మరణం 11



అన్మాస్‌పల్లిలో అఖండ భజన సంకీర్తన కార్యక్రమంలో మాట్లాడుతున్న రమణాచారి

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

– రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి 16

ఉద్యమకారులకు సరైన గుర్తింపు

★ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్
★ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు రాంబల్‌నాయక్‌కు పలువురి సన్మానం



షాద్‌నగర్: రాంబల్‌నాయక్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్, నమస్తే తెలంగాణ: తెలంగాణ ఉద్యమకారులకు టీఆర్‌ఎస్ పాలనలో సరైన గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్ అన్నారు. గురువారం షాద్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు రాంబల్‌నాయక్‌ను ఘనంగా సన్మానించిన అనంతరం మాట్లాడారు. టీఆర్‌ఎస్ పార్టీకి చిత్తశుద్ధితో సేవచేయడమే కాకుండా తెలంగాణ ఉద్యమ సమయంలో ఉత్సహాంగా పాల్గొన్న రాంబాల్‌నాయక్‌కు నామినెటేడ్ పదవి రావడం సంతోషకరమన్నారు. పార్టీకి సేవ చేసే ప్రతీ కార్యకర్తకు తగిన గుర్తింపు వస్తుందనే విషయాన్ని గ్రహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మాజీ చైర్మన్ నరేందర్, మాజీ జడ్పీటీసీ సూర్యప్రకాష్, మాజీ ఎంపీపీ మల్లేష్, టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎంఎస్.నటరాజు, మండలాధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి, కౌన్సిలర్ కృష్ణవేణి, నాయకులు పద్మారెడ్డి, బాలునాయక్, యాదగిరియాదవ్, గోవింద్‌నాయక్ పాల్గొన్నారు.

ఉద్యమంలో రాంబాల్‌నాయక్ పాత్ర వెలకట్టలేనిది

రాంబాల్‌నాయక్‌ను షాద్‌నగర్‌లోని ఐబీ ఆవరణలో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎల్‌హెచ్‌పీఎస్, గిరిజన సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఉద్యమంలో రాంబాల్‌నాయక్ పాత్ర వెలకట్టలేనిదని, ఎల్‌హెచ్‌పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా గిరిజనుల సంక్షేమం కోసం ఎన్నో ఉద్యమ కార్యక్రమాలు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు బుజ్యానాయక్, కిషన్‌నాయక్, శంకర్ నాయక్, శ్రీనునాయక్, ఈశ్వర్‌నాయక్, రమేష్‌నాయక్, రాజునాయక్, భగవాన్ నాయక్, లోక్యానాయక్, రవినాయక్ పాల్గొన్నారు

ఉన్నత పదవులు దక్కించుకోవాలి

కేశంపేట/కొందుర్గు: రాంబల్‌నాయక్‌ను గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ నేతృత్వంలో టీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. టీఆర్‌ఎస్ పార్టీకి విశేష సేవలందించిన రాంబల్‌నాయక్‌కు రాష్ట్ర స్థాయి పదవి లభించడంపై ఎమ్మెల్యేతోపాటు మండలాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను సన్మానించి అభినందించారు. రాంబల్‌నాయక్ మున్ముందు మరిన్ని ఉన్నత పదవులను దక్కించుకోవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ కేశంపేట, కొందుర్గు, జిల్లెడ్‌చౌదరిగూడ మండలాల అధ్యక్షులు మురళీధర్‌రెడ్డి, రాజేష్‌పటేల్, నర్సింగరావు, సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణగౌడ్, జగదీశ్వర్‌గౌడ్, జమాల్‌ఖాన్, యాదగిరిరావు, యాదగిరి, నర్సింగరావు, నవీన్‌కుమార్, వేణుగోపాలాచారి, లక్ష్మీనారాయణ, నర్సింహ, రమేష్‌నాయక్, శ్రీధర్‌రెడ్డి, నర్సింహులు, హఫీజ్, వెంకటేష్, బాలరాజు, జహంగీర్ పాల్గొన్నారు.



కొత్తూరు: బాబా సమాధికి ఛాదర్‌ను కప్పుతున్న రాంబల్‌నాయక్, టీఆర్‌ఎస్ నాయకులు



షాద్‌నగర్: రాంబల్‌నాయక్‌ను సన్మానిస్తున్న గిరిజన సంఘాల నాయకులు

దర్గాలో ప్రత్యేక పూజలు

కొత్తూరు: రాంబల్‌నాయక్, టీఆర్‌ఎస్ మైనార్టీ సెల్ కొత్తూరు మండలాధ్యక్షుడు ఎండి. జహంగీర్ ఆధ్వర్యంలో గురువారం ఇన్ముల్‌నర్వలో గల జహంగీర్‌పీర్ దర్గాలో దర్గా ముజావర్ల సమక్షంలో బాబాలకు దట్టి, డాదర్‌ను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. అనంతరం రాంబల్‌నాయక్‌ను మైనార్టీ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు రాజావరప్రసాద్, ఖాలేద్, యూసుఫ్, అర్షద్, కరీం, మహ్మద్ బాబా, నిజాంబాద్ జమీర్, గౌస్‌ఖాన్, రహీమ్, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

8న మల్లాపూరుకు ఎమ్మెల్యే రాక

కొత్తూరు: ఈ నెల 8న మల్లాపూరు గ్రామానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ రానున్నట్లు మల్లాపూరు సర్పంచ్ సుజాతనాయక్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కొత్తూరు మండలం మల్లాపూరు గ్రామం నుంచి చేగూరు గ్రామానికి గల మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా నిర్మిస్తున్నట్లు, రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరు కానున్నట్లు తెలిపారు. సుమారు 4.5కి.మీ బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.2.26కోట్లు మంజూరయ్యాయని తెలిపారు.

7న ముగ్గుల పోటీ

షాద్‌నగర్‌టౌన్: తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 7న పట్టణంలోని శివమారుతీగీత అయ్యప్ప మందిరం కల్యాణ మండంలో మధ్యాహ్నం ఒంటిగంటకు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గస్థాయి ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ అధ్యక్షుడు రామసత్యనారాయణ, సభ్యుడు రవిశర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చినవారికి బహుమతులను అందజేస్తామని తెలిపారు.

నేటి నుంచి ఎలికట్ట దర్గాలో ఉర్సు ఉత్సవాలు

షాద్‌నగర్‌రూరల్: మండలంలోని ఎలికట్ట గ్రామంలోని హజ్రత్ సయ్యద్ పీర్ గైబ్‌సాహెబ్ దర్గాలో శుక్రవారం నుంచి ఉర్సు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు సజ్జద్ నసీన్ బుర్హాన్ షా ఖాద్రీ తెలిపారు. శుక్రవారం గందోత్సవం, 6న దీపారాధన, 7న ఫాతితా తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం నిర్వహించే గందోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ అరుందతి, ఎంపీటీసీ కృష్ణవేణి హాజరు కానున్నట్లు తెలిపారు.

వీహెచ్‌పీఎస్ గ్రామ కమిటీల ఎన్నిక

షాద్‌నగర్‌రూరల్: దివ్యాంగుల కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైనవారు సద్వినియోగం చేసుకోవాలని వీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి గోలుసుల మల్లేష్ అన్నారు. గురువారం మండలంలోని కంసాన్‌పల్లి, చించోడ్, విఠ్యాల, భీమారం గ్రామాల్లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కంసాన్‌పల్లి, చించోడ్, విఠ్యాల, భీమారం గ్రామాల నూతన అధ్యక్షులుగా చంద్రశేఖర్, రమేష్, శేఖర్, చిన్నయ్య, కార్యదర్శులుగా కృష్ణయ్య, కృష్ణయ్య, నర్సింహులు, నర్సమ్మను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు శివ పాల్గొన్నారు.

దళితమోర్చా గ్రామ నూతన కమిటీ

కొందుర్గు: జిల్లెడ్‌చౌదరిగూడ మండలం గుర్రంపల్లి గ్రామంలో గురువారం బీజేపీ దళితమోర్చా గ్రామ కమిటీని మండల కమిటీ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఈరని నర్సింహులు, ఉపాధ్యక్షులుగా నర్సింహులు, రాజు, ప్రధాన కార్యదర్శిగా రమేష్, సహాయ కార్యదర్శిగా చెన్నయ్య, కార్యదర్శులుగా ఆంజనేయులు, అనీల్, లక్ష్మయ్య, నరేష్, కృష్ణయ్య, రవి, సాయి, గౌరవ అధ్యక్షుడిగా లింగని రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మొగిలిగిద్ద పాఠశాలకు 2 క్వింటాళ్ల బియ్యం అందజేత

షాద్‌నగర్‌రూరల్: మండలంలోని మొగిలిగిద్ద జూనియర్ కళాశాలకు మధ్యాహ్న భోజనం కోసం షాద్‌నగర్ పట్టణానికి చెందిన వ్యాపారవేత్త బేజుగం రమేష్ 2 క్వింటాళ్ల బియ్యాన్ని గురువారం అందజేశారు. కళాశాలలో మధ్యాహ్న భోజనం పెట్టడంతో విద్యార్థుల సంఖ్య పెరుగడమే కాకుండా ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నట్లు కళాశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు శ్యాంసుందర్ తెలిపారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించిన ఎంఈఓ



జాకారం పాఠశాలలో విద్యార్థులను ప్రశ్నలడుగుతున్న ఎంఈఓ కిష్టారెడ్డి

కొందుర్గు: జిల్లెడ్‌చౌదరిగూడ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను ఎంఈఓ కిష్టారెడ్డి గురువారం పరిశీలించారు. మండలంలోని చేగిరెడ్డిఘనపూర్, ఎదిర, జాకారం, గుంజల్‌పహాడ్, పీర్జాపూర్, రావిర్యాల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. పాఠశాలలోని విద్యార్థులందరికీ చదువడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలల సమయ సూచన ప్రకారం ఉపాధ్యాయులు విధులు నిర్వహించాలని తెలిపారు. నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఎంఈఓ హెచ్చరించారు.

7న రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే పోటీలు



రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే పోటీలకు ఎంపికైన విద్యార్థులతో కరాటే క్లబ్ ఫౌండర్ మల్లేష్‌యాదవ్

షాద్‌నగర్‌టౌన్ : తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డూ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో ఈ నెల 7న హైదరాబాద్ బండ్లగూడ డాన్ బాస్కో పాఠశాలలో రాష్ట్ర స్థాయి కరాటే పోటీలను నిర్వహిస్తున్నట్లు యాదవ బుడోకాన్ కరాటే క్లబ్ ఫౌండర్, తెలంగాణ కరాటే అసోసియేషన్ అడ్వైజర్ మల్లేష్‌యాదవ్ బుధవారం తెలిపారు. సుమన్ చిల్డ్రన్ షాటోకాన్ కరాటే, రైజింగ్ సన్ షోటోకాన్ కరాటే ఆర్గనైజషన్ ఇండియా సంస్థ వారు సంస్థ 16వ వార్శికోత్సవం సందర్భంగా తెలంగాణ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్-2018పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలకు షాద్‌నగర్ యాదవ బుడోకాన్ కరాటే క్లబ్ విద్యార్థులు 60మంది ఎంపికైనట్లు తెలిపారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథులుగా తెలంగాణ కౌన్సిల్ చైర్మన్ స్వామిగౌడ్, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, సినీ హీరో సుమన్, నిహాన్ షోటోకాన్ ఇండియా చీఫ్ వి.రవీందర్‌కుమార్, సీనియర్ కరాటే మాస్టర్లు హాజరవుతారని తెలిపారు. మరిన్ని వివరాలకు 9848430911ను సంప్రదించాలని కోరారు.

చురుగ్గా చెక్‌డ్యాం నిర్మాణ పనులు



కేశంపేట వాగుపై చురుగ్గా సాగుతున్న చెక్‌డ్యాం నిర్మాణ పనులు

కేశంపేట: కేశంపేటలోని వాగుపై చెక్‌డ్యాం నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. రూ.5లక్షలతో నిర్మాణం చేపట్టిన చెక్‌డ్యాం వల్ల చుట్టుపక్కల ప్రాంతంలో భూగర్భజలాలు పెరిగి చాలా మంది రైతులకు లాభం చేకూరుతుంది. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ నిధులు మంజూరు చేయించడంతో స్థానిక నాయకులు చెక్‌డ్యాం పనులు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. చెక్‌డ్యాం పనులు వేగవంతంగా సాగుతుండడంతో రైతుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేడు విద్యార్థులకు బహుమతుల ప్రదానం

షాద్‌నగర్, నమస్తే తెలంగాణ: హరితహారం కార్యక్రమంలో భాగంగా గత ఏడాది అక్టోబర్ మాసంలో విద్యార్థులకు నిర్వహించిన హరితహారం వ్యాసరచన పోటీల విజేతలకు శుక్రవారం బహుమతులను ప్రదానం చేయనున్నామని మున్సిపల్ కమిషనర్ శరత్‌చంద్ర గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మున్సిపల్ చైర్మన్ విశ్వం రానున్నారని తెలిపారు. బహుమతుల ప్రదానోత్సవాన్ని విజయవంతం చేసేందుకు కౌన్సిలర్లు, అధికారులు, విద్యార్థులు హాజరు కావాలని కోరారు.

అంగన్‌వాడీల పనితీరుపై ఎంపీడీఓ ఆగ్రహం

కేశంపేట: మండలంలోని బైర్‌ఖాన్‌పల్లి, అల్వాల అంగన్‌వాడీ కార్యకర్తల పనితీరుపై ఎంపీడీఓ పద్మజ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఉదయం ఆమె అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించిన సమయంలో కేంద్రాల్లో కార్యకర్తలు, ఆయాలు అందుబాటులో లేకపోవడంతో ఆమె అసహనం వ్యక్తం చేశారు. ఉదయం, సాయంత్రం వేళల్లో చిన్నారులకు విద్యతోపాటు పౌష్టికాహారాన్ని అందించాల్సిన అంగన్‌వాడీ కార్యకర్తలు ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని ఆమె సూచించారు. అల్వాల కార్యకర్త హైదరాబాద్‌లో ఉంటుండడంతో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణ సరిగ్గా లేదని గ్రామస్తులు ఎంపీడీఓ తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న కార్యకర్తలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని ఎంపీడీఓ హెచ్చరించారు.



బైర్‌ఖాన్‌పల్లిలో అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ పద్మజ

అభివృద్ధిపథంలో కొల్కులపల్లి

- వంద శాతం పన్ను వసూలు
- 73 శాతం స్కోరుతో దేశంలో 19వ ర్యాంకు
- జిల్లాలో రెండో స్థానం


కొల్కులపల్లి గ్రామం వ్యూ

మాడ్గుల : ప్రభుత్వ నిధులతోపాటు గ్రామస్తుల సహకారం, రాజకీయాలకతీతంగా అందరి తోడ్పాటుతో మండలంలోని కొల్కులపల్లి గ్రామం అభివృద్ధిపథంలో దూసుకుపోతున్నది. వంద శాతం పన్ను వసూలు సాధించిన ఈ గ్రామం 73 స్కోర్‌తో దేశంలోనే 19వ ర్యాంకును సాధించింది. జిల్లాలో యాచారం మండలం గడ్డమల్లాయగూడ తర్వాతి స్థానం దక్కించుకుంది. రాజీవ్‌నగర్ గిరిజన తండాతో కలిసి ఉన్న ఈ గ్రామపంచాయతీ ఐదేండ్ల క్రితం అభివృద్ధికి ఆమడదూరంలో నిలిచింది. తెలంగాణ ప్రభుత్వ హయాంలో గ్రామం రూపురేఖలు మారిపోయాయి. గ్రామస్తులు ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తుండగా, పత్తి, మిర్చి, వేరుశనగ పంటలను అధికంగా సాగు చేస్తున్నారు.


బీసీ కాలనీలో నిర్మించిన సీసీ రోడ్డు

14వ ఫైనాన్స్ నిధులతో అంతర్గత మురుగు కాల్వలతోపాటు అనేక అభివృద్ధి పనులు చేపట్టారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఉపాధిహామీ నిధులతో ఆరు సీసీ రోడ్లు వేశారు. రాజీవ్‌నగర్ తండాలో సీసీ రోడ్డుతోపాటు మంచినీటి ఎద్దడి నివారణకు ట్యాంకులను నిర్మించారు. గ్రామమంతటా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. ఇంటి పన్నులు వంద శాతం వసూలయ్యాయి. 2014 నుంచి నేటి వరకు సుమారు రూ.4 లక్షలు వసూలు కాగా, ప్రభుత్వం రూ.7లక్షలు మంజూరు చేయడంతో అనేక అభివృద్ధి పనులు జరిగాయి. అదేవిధంగా శిథిలావస్థకు చేరిన గ్రామంలోని పురాతన శివాలయాన్ని గ్రామస్తుల చేయూతతో మరమ్మతులు చేపట్టారు. పోచమ్మ దేవాలయాన్ని నిర్మించుకొని నిత్యం పూజలు నిర్వహిస్తున్నారు.

జిల్లాలో ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతా



గ్రామ ప్రజలందరి సహకారం, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, టీఆర్‌ఎస్ నాయకుల చేయూతతో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టాం. నా హయాంలో దేశంలో 19వ ర్యాంకు రావడం సంతోషకరం. ప్రభుత్వం నుంచి మంజూరైన 14వ ఫైనాన్స్ నిధులతోపాటు గ్రామ పంచాయతీ నిధులతో అంతర్గత మురుగు కాల్వలు, 9 సీసీ రోడ్లు, మంచినీటి సరఫరా కోసం పైపులైన్ల ఏర్పాటు, వీధిదీపాలను ఏర్పాటు చేశాం. వచ్చే యేడాది కల్లా అన్ని కాలనీల్లో సీసీ రోడ్లు, మురుగు కాల్వలు నిర్మించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా. జిల్లాలో ప్రథమ స్థానం సాధిస్తాం.

– మణ్యానాయక్, సర్పంచ్

ఎమ్మెల్సీ సహకారంతో..



కొల్కులపల్లి గ్రామాభివృద్ధిలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ప్రజల సహకారం మరచిపోలేనిది. 60 ఏండ్ల నుంచి అభివృద్ధిలో వెనుకబడిన మా గ్రామంలో సర్పంచ్ మణ్యానాయక్ హయాంలో 9 సీసీ రోడ్లు, 6 కాలనీల్లో అంతర్గత మురుగు కాల్వల నిర్మాణం జరిగాయి. అవినీతికి తావులేకుండా ప్రజలకు మంచి పాలన అందిస్తున్నారు.

– ధర్మారెడ్డి, మండల రైతు సమన్వయ సమితి సభ్యుడు

వెనుకబడ్డోళ్లం.. ముందుకొచ్చాం



మా కాలనీలో గతంలో మురుగు నీరు ఎప్పుడూ రోడ్డుపై పారి బురదగా ఉండేది. సర్పంచ్ మణ్యానాయక్, ఆయనకు అండగా టీఆర్‌ఎస్ నాయకులు ఉండి ఎప్పుడూ చూడని అభివృద్ధి పనులను ఈ నాలుగేండ్లలో చేశారు. మా ఊరికి దేశంలోనే 19వ ర్యాంకు వచ్చిందని మా పిల్లగాండ్లు చెప్తుంటే సంబురంగా ఉంది. ఇదంతా తెలంగాణ ప్రభుత్వం ఒచ్చినంక మా ఊళ్లో యువకులు బాగా పనిచేస్తున్నందునే వెనుకబడ్డోళ్లం ముందుకొచ్చాం.

– పోలె నర్సింహ, గ్రామస్తుడు

కొత్త పురపాలికలపై ఉత్కంఠ..!

(మొదటిపేజీ తరువాయి) మున్సిపాలిటీల ఏర్పాటుకు మళ్లీ చిక్కులు వచ్చిపడ్డాయి. జీహెచ్‌ఎంసీ పరిధితో కొన్ని నగర శివారు గ్రామ పంచాయతీలు దాదాపుగా కలిసిపోవడంతో వాటిని గ్రేటర్‌లో కలుపాలన్న ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉండడమే ఇందుకు కారణం. ముఖ్యంగా రాజేంద్రనగర్ మండలంలోని గ్రామ పంచాయతీలు నగరానికి చేరువలో ఉన్నందున.. వాటిని జీహెచ్‌ఎంసీలో విలీనం చేసేందుకు సర్కారు మొగ్గు చూపుతున్నది. అయితే, శంషాబాద్, రాజేంద్రనగర్ మండలంలో మణికొండ మినహా మిగతా గ్రామ పంచాయతీల పదవీకాలం 2019 మే-జూన్ వరకు ఉంది. పదవీ కాలం ముగిసే వరకు ఆ గ్రామ పంచాయతీలను గ్రేటర్‌లో విలీనం చేయడానికి లేదా కొత్త మున్సిపాలిటీలుగా అప్‌గ్రేడ్ చేయడానికి నిబంధనలు అడ్డంకిగా ఉన్నాయి. నగర శివార్లలో శంషాబాద్, రాజేంద్రనగర్ మండలాల్లోని గ్రామ పంచాయతీలను పక్కనపెడితే గ్రామీణ జిల్లాలో శంకర్‌పల్లి, ఆమనగల్లు, తుర్కయంజాల్/రాగన్నగూడ, కొత్తూరు మేజర్ గ్రామ పంచాయతీల పదవీకాలం వచ్చే జూలై నెలాఖరుకు ముగియనుంది. దాంతో తాజాగా చేపట్టిన ప్రక్రియలోనే వీటిని నగర పంచాయతీలుగా ఏర్పాటు చేయడానికి అడ్డంకులు ఉండవు. అయితే, రాజేంద్రనగర్ మండలంలోని నగర శివారు గ్రామ పంచాయతీలపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పదవీకాలం ముగిశాక సదరు గ్రామ పంచాయతీలను గ్రేటర్‌లో విలీనం చేస్తుందా..? లేకపోతే కొత్త మున్సిపాలిటీల ఏర్పాటు ప్రక్రియలోనే వాటికి మున్సిపాలిటీ హోదా కల్పిస్తుందా..? అన్నది వేచిచూడాలి. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ నగర శివారు గ్రామ పంచాయతీలను గ్రేటర్‌లో కలిపేందుకు రంగం సిద్ధమైనా.. స్థానిక ప్రజల వ్యతిరేకతతో ఆఖరి దశలో ఆగిపోయింది. అయితే 2013లో ఇబ్రహీంపట్నం, పెద్దఅంబర్‌పేట్, మేడ్చల్, బడంగ్‌పేట్ నగర పంచాయతీలు ఏర్పాటయ్యాయి. తాజాగా కొత్త మున్సిపాలిటీల ఏర్పాటు నిర్ణయంతో మరోమారు నగర శివారు గ్రామ పంచాయతీలను జీహెచ్‌ఎంసీలో విలీన చేసే అంశం తెరపైకి వచ్చింది. నగరీకరణ ప్రభావంతో నగర శివారు గ్రామ పంచాయతీల్లో పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చలేకపోవడానికి నిధుల లేమీ ప్రధాన సమస్యగా ఉంటున్నది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ మహానగరంతో ఇప్పటికే కలిసిపోయిన నగర శివారు గ్రామ పంచాయతీలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేయడం ద్వారా అక్కడి ప్రజలకు కావాల్సిన అవసరాలను కల్పించాలని భావిస్తున్నది.

శివారు పంచాయతీలను గ్రేటర్‌లో విలీనానికే సర్కారు మొగ్గు

నగర శివార్లలో కొత్త మున్సిపాలిటీల ఏర్పాటుకు ప్రభుత్వం సంసిద్ధంగా లేనట్లు అధికారికవర్గాలు పేర్కొంటున్నాయి. జీహెచ్‌ఎంసీకి చేరువలో ఉన్న శివారు గ్రామ పంచాయతీలను గ్రేటర్‌లో విలీనానికే మొగ్గు చూపుతున్నది. దీంతో రాజేంద్రనగర్ మండలంలోని బండ్లగూడ జాగీర్, కిస్మత్‌పూర్, హైదర్షాకోట్, మణికొండ, పుప్పాల్‌గూడ, నెక్నాంపూర్ గ్రామ పంచాయతీలను గ్రేటర్‌లో విలీనం చేసేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ఈ దిశగా ఇప్పటికే ఉన్నతాధికారులు కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. జీహెచ్‌ఎంసీ పరిధికి దూరంగా ఉన్న గండిపేట్ మండలంలోని పలు గ్రామ పంచాయతీలను కలిపి ఒక మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని సర్కారు యోచిస్తున్నట్లు సమాచారం. అదే జరిగితే కోకాపేట్, నార్సింగి, హిమాయత్‌సాగర్, ఖానాపూర్, మంచిరేవుల, గండిపేట్ తదితర గ్రామ పంచాయతీలకు త్వరలో పురపాలక హోదా దక్కనుంది. ఐటీ పరిశ్రమల ఏర్పాటు, భారీగా కొత్త కాలనీల ఏర్పాటుతో సమీప భవిష్యత్తులో ఈ గ్రామ పంచాయతీలు జీహెఎంసీ పరిధిలో కలిసే అవకాశాలు ఉన్నాయి. దీన్ని కూడా పరిగణలోకి తీసుకుంటున్న ప్రభుత్వం నగర శివారులోని గండిపేట్ మండలంలోని గ్రామ పంచాయతీలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేసినా ఆశ్చర్యపోవాల్సిందేమీ లేదని అధికారులు అంచనా వేస్తున్నారు.

గ్రామీణ జిల్లాలో 5 నగర పంచాయతీలు

నగర శివారు గ్రామ పంచాయతీలను గ్రేటర్‌లో విలీనానికే ప్రభుత్వం మొగ్గుచూపితే జిల్లాలో కొత్తగా ఏర్పాటయ్యే మున్సిపాలిటీల సంఖ్య కూడా తగ్గుతుంది. అయితే 15 వేల జనాభా ప్రాతిపదికన గ్రామీణ జిల్లాలో నాలుగైదు మేజర్ గ్రామ పంచాయతీలకు నగర పంచాయతీ హోదా దక్కే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అదే ఆచరణలోకి వస్తే శంషాబాద్, శంకర్‌పల్లి, ఆమనగల్లు, తుర్కయాంజాల్/ రాగన్నగూడ, కొత్తూరు గ్రామ పంచాయతీలకు నగర పంచాయతీ హోదా దక్కడం ఖాయం. 2011 జనాబా లెక్కల ప్రకారం చూస్తే శంషాబాద్ మినహా కొత్తూరు, ఆమనగల్లు, శంకర్‌పల్లి గ్రామ పంచాయతీల పరిధిలో 15 వేల జనాభా లేదు. అయితే ఇటీవల ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం పై జాబితాలోని కొన్ని గ్రామ పంచాయతీల్లో నిర్ధేశిత జనాభా ఉన్నట్లు అధికారులు తేల్చారు. కొత్త మున్సిపాలిటీల ప్రతిపాదనలో ఉన్న మేజర్ గ్రామ పంచాయతీల్లో నిర్ణీత జనాభా లేకపోయినా, సమీప గ్రామాలను కలుపాలని సర్కారు ఇప్పటికే సూత్రపాయ నిర్ణయం తీసుకున్నది.

ఎలిమినేడులో పట్టా భూముల పరిశీలన

ఆదిబట్ల : ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో పరిశ్రమల ఏర్పాటుకు పట్టా భూములను ఆర్డీఓ మధుకర్‌రెడ్డి, టీఎస్‌ఐఐసీ జనరల్ మేనేజర్ పద్మజ, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ స్వర్ణలత తదితరులు గురువారం పరిశీలించారు. మండలంలోని ఎలిమినేడు, కప్పాడు గ్రామాల్లోని రైతుల భూముల వద్దకు వెళ్లి చూశారు. కప్పాడులోని 166, 167, 170, 187 సర్వే నంబర్లలో 200 ఎకరాలకు పైచిలుకు పట్టా భూములు ఉన్నాయి. కాగా, పరిశ్రమల ఏర్పాటుకు రైతుల అంగీకారంతో పట్టా భూములను టీఎస్‌ఐఐసీ సేకరించనున్నది. ఎలిమినేడు గ్రామంలో 258 ఎకరాల అసైన్డ్ భూములు ఉండగా, టీఎస్‌ఐఐసీ పరిశ్రమల ఏర్పాటుకు తీసుకోవాలని నిర్ణయించింది. ఈ గ్రామంలో భూసేకరణకు సంబంధించి టీఎస్‌ఐఐసీ, రెవెన్యూ అధికారులు రెండేండ్ల కిందట గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి రైతుల నుంచి ఆమోదం తీసుకున్నారు. ఎలిమినేడు, కప్పాడు గ్రామాల్లో 500 ఎకరాలను సేకరించి భారీ పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఇందులో భాగంగా ఆర్డీఓ, టీఎస్‌ఐఐసీ అధికారులు భూములను పరిశీలించి రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో టీఎస్‌ఐఐసీ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ మజీద్ తదితరులు పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న ఆర్డీఓ మధుకర్‌రెడ్డి

విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్


శంకర్‌పల్లి : మన దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లోనే ఉందని హైదరాబాద్ అపోలో దవాఖాన చైర్మన్ కొండా సంగీతారెడ్డి అన్నారు. శంకర్‌పల్లిలోని ఎస్సీ, బీసీ బాలికల, బాలుర హాస్టల్ విద్యార్థులకు జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలన్నారు. విద్య ఉంటేనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని, తద్వారా మంచి స్థాయికి ఎదుగుతారని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.శ్రీధర్, ఉప సర్పంచ్ దుండు సంతోష్‌కుమార్, సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేశ్‌కుమార్, టీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వి.వాసుదేవ్‌కన్నా, పట్టణ కార్యదర్శి రాజేశ్వర్‌గౌడ్, వార్డు సభ్యుడు మధు, నాయకులు శ్రీశైలంయాదవ్, కె.లక్ష్మీనర్సింహారెడ్డి, బి.సంజిత్‌కుమార్, పాండుయాదవ్, సర్తాజ్, సేవా ఫౌండేషన్ సభ్యులు శ్రీకాంత్, కాంతిరెడ్డి, వార్డెన్ తుల్జారాం, విద్యార్థులు పాల్గొన్నారు.


ఎస్సీ బాలికల హాస్టల్‌లో విద్యార్థులకు దుప్పట్లు అందజేస్తున్న సంగీతారెడ్డి

జంతు, వృక్షజాతి పరిరక్షణకే డీఎన్ఏ బార్‌కోడింగ్

లాకోన్స్ డైరెక్టర్ డా.కార్తీకేయన్ వాసుదేవన్

నమస్తే తెలంగాణ-సిటీబ్యూరో: దేశంలో ఉన్న జంతు, వృక్షజాతుల పరిరక్షణ, భవిష్యత్తులో వాటి జాతులు అంతరించిపోకుండా ఉండేందుకు 'డీఎన్ఏ బార్‌కోడ్' ఎంతో ఉపయోగపడుతుందని లాకోన్స్(సీఎస్ఐఆర్)డైరెక్టర్ డా.కార్తీకేయన్ వాసుదేవన్ అన్నారు. కొత్త రకాల ప్రాణులను కనుక్కొని వాటి మనుగడకు అవసరమైన పరిశోధనల్లో భాగంగా రాజేంద్రనగర్ అత్తాపూర్‌లోని జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఫ్రెష్ వాటర్ బయోలజీ రీజినల్ సెంటర్‌లో 'డీఎన్ఏ-బార్‌కోడింగ్'పై ఏర్పాటు చేసిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, కోల్‌కత్తా డైరెక్టర్ డా.కైలాష్ చంద్ర, ఎఫ్‌బీఆర్‌సీ ఇన్‌చార్జితో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.కార్తీకేయన్ మాట్లాడుతూ.. జంతు, వృక్షజాతుల జన్యువును తెలుసుకుని భవిష్యత్తులో వాటి మనుగడ చెదరకుండా ఉండేందుకు డీఎన్ఏ-బార్‌కోడింగ్ అత్యవసరమన్నారు. ఇందుకోసం జంతుశాస్త్ర, జీవశాస్త్ర, వృక్షశాస్త్ర నిపుణులు పరోశోధనలు మొదలు పెట్టినట్లు ఆయన వివరించారు. డా.కైలాష్ చంద్ర మాట్లాడుతూ దేశంలో మొత్తం 1.06లక్షల జంతువులు, 40వేల జాతుల వృక్షాలు ఉన్నట్లు తెలిపారు. వీటి పరిరక్షణ కోసం ఐదేళ్ల క్రితం దేశంలో డీఎన్ఏ-బార్‌కోడింగ్‌పై పరిశోధనలు ప్రారంభించినట్లు తెలిపారు. దేశంలో మొత్తం 16 పరిశోధనా కేంద్రాలు ఉన్నాయని, దశల వారీగా ఒక్కో కేంద్రంలో పరిశోధనలకు సంబంధించిన శిక్షణ, అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే గురువారం నగరంలోని కేంద్రంలో ఈ సదస్సును నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోల్‌కత్తాకు చెందిన జడ్ఎస్ఐ శాస్త్రవేత్త డా.ము ఖేష్ ఠాకూర్, నగరంలోని ఎఫ్‌బీఆర్‌సీకి చెందిన శాస్త్రవేత్త డా.ఎం.కరుతపండి, కోల్‌కత్తాలోని జూలాజికల్ సీనియర్ అసిస్టెంట్‌డా.ఎం.కమలాకన్నన్ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న లాకోన్స్ డైరెక్టర్ డా.కార్తీకేయన్ వాసుదేవన్

ప్యాచ్ క్లాంప్ టెక్నిక్‌తో వ్యాధుల నిర్ధారణ

నోబెల్ అవార్డు గ్రహీత, ప్రొఫెసర్ ఎర్విన్ నేహర్

కొండాపూర్ : గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో వర్సిటీ, ఇన్సూరెన్స్ రెగ్యులారిటీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఐఆర్‌డీఏ)లు సంయుక్తంగా నిర్వహిస్తున్న 'హైదరాబాద్ లెక్చర్ సిరీస్' కార్యక్రమానికి గురువారం నోబెల్ అవార్డు గ్రహీత, జర్మనీలోని మ్యాక్స్ ప్లాంక్ ఇనిస్టిట్యూట్ ఫర్ బయోఫిజికల్ కెమిస్ట్రీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎర్విన్ నేహర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా బయోమెడిసిన్ అండ్ ఫార్మకోలజీ విభాగంలో అయాన్ల ఆవిష్కరణలో ఆయన చేసిన పరిశోధనల గురించి వివరించారు. కణాలలో దాగి ఉన్న అయాన్లను గురించి తెలుసుకునేందుకు ఉపయోగించే ప్యాచ్ క్లాంప్ టెక్నిక్ అభివృద్ధిని గురించి వివరించారు. ప్యాచ్ క్లాంప్ టెక్నిక్‌తో మాదకద్రవ్యాల కారణంగా ఏర్పడే మూ ర్ఛ, డిప్రెషన్, స్ట్రోక్, బైపోలార్ డిజార్డర్, హైపర్‌టెన్షన్ తదితర వ్యాధులను నిర్ధారిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వీసీ పి. అప్పారావు, కళింగ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రీయల్ టెక్నాలజీ, స్కూల్ ఆఫ్ బయోటెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ మృత్యుంజయ, ప్రొఫెసర్ రెడ్డన్న, ప్రొఫెసర్ నెహర్, డాక్టర్ ఎవా మారీయా నెహర్, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎర్విన్ నేహర్

రవాణాశాఖలో హెల్త్‌క్యాంప్


మ్యాక్స్‌క్యూర్ దవాఖాన ఆధ్వర్యంలో గురువారం ఖైరతాబాద్ రవాణాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్త్‌క్యాంపును జేటీసీ పాండురంగనాయక్ ప్రారంభించారు. వైద్యపరీక్షల్లో భాగంగా ఈసీజీ, ఆర్‌బీఎస్, బీపీ, షుగర్ తదితర టెస్టులు నిర్వహించారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ ఆర్‌టీవో రమేష్, ఏఓలు పురుషోత్తంరెడ్డి, సదానందం, అంజుం, రాంకుమార్, పద్మావతి, టీఎన్జీవో రవాణాశాఖ సెంట్రల్ ఫోరం ప్రధాన కార్యదర్శి శామ్యూల్‌పాల్ పాల్గొన్నారు

మీటర్ రీడర్లకు నగదు లావాదేవీలపై శిక్షణ

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : ఔట్ సోర్సింగ్ మీటర్ రీడర్లకు నగదు రహిత లావాదేవీలు, స్వైపింగ్ యంత్రాల వినియోగంపై జలమండలి అధికారులు గురువారం అవగాహన కల్పించారు. డివిజన్ 1, 2, 4, 12, 13లకు చెందిన మీటర్ల రీడర్లకు ఖైరతాబాద్‌లోని సంస్థ ప్రధాన కార్యాలయంలో వినియోగదారుల ఇంటి వద్దే నగదు రహిత లావాదేవీలు చేపట్టడం, స్వైపింగ్ యంత్రాలు ఏ విధంగా వినియోగించాలనే అంశంపై శిక్షణ ఇచ్చినట్లు రెవెన్యూ డైరెక్టర్ బి. విజయ్‌కుమార్ రెడ్డి తెలిపారు.

సౌత్ ఇండియా సైన్స్ ఎగ్జిబిషన్‌కు విస్తృత ఏర్పాట్లు

నిర్వహణ కోసం 23 విభాగాలతో సమన్వయ కమిటీలు

విధుల్లో నిమగ్నమైన జిల్లా అధికారులు

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: మహానగర కేంద్రంగా నిర్వహించే సౌత్ ఇండియా సైన్స్ ఎగ్జిబిషన్‌కు హైదరాబాద్ జిల్లా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఎగ్జిబిషన్ ఏర్పాట్ల పర్యవేక్షణకు, నిర్వహణ కోసం వివిధ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నారు. ఈ నెల 7 నుంచి 12 వరకు సెయింట్ ప్యాట్రిక్ స్కూల్‌లో నిర్వహించే ఎగ్జిబిషన్‌కు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఎగ్జిబిషన్‌కు ప్రతి రాష్ట్రం నుంచి 50 మంది చొప్పున.. మొత్తం ఆరు రాష్ర్టాల నుంది 300 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రతినిధులు హాజర వుతున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ యోగితారాణా జీహెచ్ఎంసీ, జలమండలి, వైద్య ఆరోగ్య, విద్యుత్‌శాఖ, పోలీసుశాఖలకు ఎగ్జిబిషన్‌కు సంబంధించి విధులను కేటాయించారు. ఇందులో భాగంగా సైన్స్ ఫెయిర్ నిర్వహించే పరిసర ప్రాంతాల్లో మరుగుదొడ్ల నిర్వహణ, పారిశుద్ధ్యం, తాత్కాలిక టాయిలెట్లతోపాటు జెండా ఏర్పాట్లకు సంబంధించి నవి జీహెచ్ఎంసీ, సైన్స్ ఫెయిర్‌కు హాజరైన విద్యార్థులకు, ఉపాధ్యాయలకు, అధికారులకు తాగునీటి వసతులు వా టర్ బోర్డు, అనారోగ్య ఇబ్బందులు ఎదురైతే వైద్య ఆర్యో శాఖ, భద్రత వ్యవహారం పోలీసు వ్యవస్థ, విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖలు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అంతేకాకుండా ఆహారం, కల్చరల్, స్టేజీ, స్టాల్స్, వాలంటరీ ఏర్పాట్లను జిల్లా డిప్యూటీ విద్యాశాఖాధికారులకు అప్పగించారు. ఎగ్జిబిషన్ ఏర్పాట్లను జిల్లా విద్యాశాఖాధికారి సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. సైన్స్ ఏర్పాట్లతో పాటు నిర్వహణ బాధ్యతలను పర్యవేక్షించేందుకు 23 మంది ఉన్నతాధికారులతో ప్రత్యేక కమిటీలను నియమించారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్‌కు జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు విధుల్లో నిమగ్నమైనారు.

కమిటీల వివరాలు ...

కమిటీ పేరు	అధికారి పేర్లు
రిజిస్ట్రేషన్	ఎస్.చిరంజీవి
అడ్వైజర్	బీవీ గుప్తా, కేశవ్‌రావు, రవీందర్ రాజు
రిసెప్షన్, స్టేట్ కేర్‌టేకర్	బాలు నాయక్
వసతి	బి.వేంకటేశ్వర్లు, కస్తూరి కుమారి
రవాణా	ఎం.సామ్యేల్ రాజు
గదుల ఇన్‌చార్జి	ధర్మేందర్ రావు, సురేందర్
హెల్ప్‌డెస్క్	ఎం.సురేష్ కుమార్
ఆడియో, వీడియో ఫొటోగ్రాఫీ	ఓంప్రకాశ్
డాక్యుమెంటేషన్	హెచ్.రవీంద్రనాథ్
ప్రెస్‌మీడియా	వి.వేణుగోపాల్ చారీ
ఆహ్వానిత	టి.రవికుమార్
మెడికల్	టి.రాధాకృష్ణ
ప్రారంభం-ఉపాన్యాసం	బి.స్వరాజ్ కుమార్
ఫుడ్	టి.రవికుమార్
ఫైనాన్స్	జగన్నాథ్, పి.వేణుగోపాల్
వాటర్ శానిటేషన్	ఎం.విజయ్‌కుమార్
కల్చరల్, స్టేజీ	బి.స్వరాజ్ కుమార్
జ్యూరీ, వీఐపీ	బి.స్వరాజ్ కుమార్
వాలంటరీ	ఎస్.స్యామేల్ రాజ్
డిసిప్లేనరీ	ఐ.నేహ్రుబాబు
సెక్యూరిటీ	పి.అజేందర్‌రెడ్డి
స్టాల్ సూపర్‌వైజర్	వై.యాదయ్య
ఎలక్ట్రిసిటీ	జి.బి.సురేష్ కుమార్

6న 'ఎథిక్స్ ఆఫ్ ఎలక్ట్రానిక్ మీడియా'పై సింపోజియం

ఉస్మానియా యూనివర్సిటీ : తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీజేఏ), ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ డిపార్ట్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 6న 'ఎథిక్స్ ఆఫ్ ఎలక్ట్రానిక్ మీడియా'పై సింపోజియం నిర్వహించనున్నట్లు డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రొఫెసర్ కె. స్టీవెన్‌సన్ తెలిపారు. డిపార్ట్‌మెంట్‌లో ఉదయం 11 గంటలకు ప్రారంభంకానున్న ఈ కార్యక్రమంలో కేంద్ర సమాచార కమిషనర్, ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్ కీలకోపన్యాసం చేస్తారని చెప్పారు.

వచ్చే నెల ఓయూలో తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్ సదస్సు

ఉస్మానియా యూనివర్సిటీ : తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్ సదస్సును వచ్చే నెల రెండో వారంలో ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్నట్లు తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ జి. వెంకటరాజం తెలిపారు. 'యాన్సెంట్ తెలంగాణ హిస్టరీ', 'మిడివల్ తెలంగాణ హిస్టరీ', 'మోడర్న్ తెలంగాణ హిస్టరీ'అనే అంశాలపై సమాంతర సెషన్స్ ఉంటాయని పేర్కొన్నారు. తెలంగాణ చరిత్ర, సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక అంశాలపై అధ్యాపకులు, రీసర్చ్ స్కాలర్స్, పీజీ విద్యార్థులు, ఉద్యోగులు, ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ పరిశోధనా పత్రాలను సదస్సులో సమర్పించవచ్చునని చెప్పారు. అభ్యర్థులు తమ పరిశోధనా పత్రాలను ఓయూ హిస్టరీ డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రొఫెసర్ కుతాడి అర్జున్‌రావు, డిపార్ట్‌మెంట్ ఆఫీస్ స్టాఫ్ డాక్టర్ కె. వీరేశంకు అందించాలని అన్నారు. సదస్సు నిర్వహించే తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని స్పష్టం చేశారు. సందేహాలకు 9393300825, 9849415593 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

7న స్పిరిట్ ఆఫ్ హైదరాబాద్ కల్చరల్ ఫెస్ట్

చిక్కడపల్లి : హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో ఈ నెల 7న సాయంత్రం 5 గంటలకు రవీంద్రభారతిలో కళా రూ పాల ప్రదర్శన 'స్పిరిట్ ఆఫ్ హైదరాబాద్ -2018ను నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జిందాబాద్ సంస్థ అధ్యక్షుడు పాశం యాదగిరి తెలిపారు. గురువారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాశం యాదగిరి మాట్లాడుతూ.. స్పిరిట్ ఆఫ్ తెలంగాణ కల్చరల్ ఫెస్ట్- 2018లో హైదరాబాద్ వివిధ సంస్కృతుల కళారూపాలు బగ్గుకత, బగ్గు నృత్యం, కవ్వాలి, బోనాలు, బతుకమ్మ, పీర్ల ప్రదర్శన, గంగిరెద్దుల విన్యాసాలు, తదితర 16 రకాల కళారూపాలు ప్రదర్శించపడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర సమాచార కమిషనర్ డాక్టర్ మాడభూషి శ్రీధర్, కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత, ప్రముఖ కవి శ్రీ దేవీప్రియ, తెలంగాణ టూరిజం శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ హాజరవుతారని చెప్పారు. సమావేశంలో ఉపాధ్యక్షులు వి.విజయ్‌కుమార్, జీకే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు .

జీఎస్టీ సందేహాలపై సర్టిఫికెట్ కోర్సు

తెలుగుయూనివర్సిటీ : కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిన జీఎస్టీ విధానంపై సందేహాలను నివృత్తి చేస్తూ చిన్న, మధ్య తరహా వ్యాపారులకు అవగాహనతో సర్టిఫికెట్ కోర్సును రెడ్‌హిల్స్‌లో గల ఫ్యాప్సీలో జనవరి 5నుంచి నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ఫ్యాప్సీ సంచాలకురాలు ఎన్‌వీఎస్ లక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణలో పాల్గొనాలనుకునే వారు ఫోన్ : 8008804529లో సంప్రదించి పేరు నమోదు చేసుకోవాలని ఆమె కోరారు.

భారత దళిత సాహిత్య అకాడమీ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

సుల్తాన్‌బజార్ : భారత దళిత సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన పలువురికి రాష్ట్ర స్థాయి పురస్కారాలు అందజేయడం జరుగుతుందని అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్ మను తెలిపారు. ఈ మేరకు గురువారం కోఠిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారత దళిత సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర దళిత రచయితల ప్రథమ సదస్సును ఫిబ్రవరి 4న వరంగల్ జిల్లా ఫాతిమానగర్‌లో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశాల సందర్భంగా పలు రంగాల్లో విశిష్ట సేవలందించిన 50 మందికి రాష్ట్ర స్థాయి పురస్కారాలు ప్రదానం చేస్తామన్నారు. అర్హులైన వారు.. పూర్తి వివరాలు, సేవా కార్యక్రమాలను పొందుపరుస్తూ దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఇతర వివరాలకు ఫోన్: 9246717122, 9848269307 లలో సంప్రదించాలని ఆయన కోరారు.


సీఎల్ ,ఐసీలలో ప్రవేశాలు

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : గ్రంథపాలకులుగా రాణించాలనుకునే ఆశావాహుల కోసం సర్టిఫికెట్ కోర్స్ ఇన్ లైబ్రరీ, ఇన్ఫర్మేషన్ సైన్స్ కోర్స్‌ల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు డా. రామ్‌చందర్ ఒక ప్రకటనలో తెలిపారు. కాచిగూడలో గతల తమ సంస్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లైబ్రరీ సైన్స్‌లో 5 మాసాల కోర్సును నిర్వహించనున్నామన్నారు. ఇంటర్ పూర్తిచేసిన వారు ఈ కోర్స్‌లో చేరవచ్చుని, ఆసక్తి గల వారు ఈనెల 17లోపు దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఇతర వివరాల కోసం 95425 39185ను సంప్రదించాలన్నారు.

NEET MODEL PAPER



Nakrekanti Seenaiah
Senior Lecturer
Expert in Neet
Hyderabad



Continue From Dec 30th (2017)

24) **(A):** Chloroplast, mitochondria and peroxisomes are not considered as a part of the endomembrane system
(R): Function of chloroplast , mitochondria and peroxisomes are not coordinated with ER, golgi complex , lysosomes and vacuoles
1) If both A & R are true and R is the correct explanation of the A
2) If both A & R are true but R is not the correct explanation of the A
3) If A is true , but R is false
4) If both A & R are false

25) Read the following statements and find out the incorrect statement
1) Palmitic acid is saturated while arachidonic acid is unsaturated fatty acid
2) Monoglycerides, diglycerides and triglycerides are lipids having both glycerol and fatty acids
3) Saturated fatty acids have one or more C=C double bonds while unsaturated fatty acids are with-out double bonds
4) Fat and oils are differentiated on the basis of melting point

26) Find the incorrect matching
1) Essential oils- Lemon grass oil
2) Terpenoids-Monoterpenes , diterpenes
3) Polymeric substances- Rubber, gums, nucleotides
4) Pigments- Carotenoids, anthocyanins

27) Glycosidic bond is formed between
1) Carbon and oxygen atoms of two adjacent monosaccharides
2) Carbon and hydrogen atoms of two adjacent monosaccharides
3) Hydrogen and oxygen atoms of two adjacent monosaccharides
4) Two carbon atoms of two adjacent monosaccharides

28) The key features of metaphase are
1) Spindle fibers attach to kinetochores of chromosomes
2) Chromosomes are moved to spindle equator and get aligned along metaphase plate
3) Splitting of centromere

29) Select the correct option

	II
a) Synapsis	1) Anaphase-II
b) Synthesis of RNA and protein	2) Zygotene
c) Action of enzyme recombinase	3) G2 – phase
d) Centromeres do not separate but chromatids move towards opposite poles	4) Anaphase -I
	5) Pachyte

1) a-1,b-2,c-5,d-4
2) a-2,b-3,c-4,d-5 3) a-2,b-1,c-3,d-4
4) a-2,b-3,c-5,d-4

4) Both 1 &2

30) Meiosis is evolutionary significant because it result in
1) Genetically similar daughters
2) Four daughter cells
3) Eggs and sperms 4) Recombinations

31) Once water is absorbed by the root hairs, it can move deeper into root layers by two distinct pathways
1) One is xylem & second in phloem
2) One is active & second is passive
3) One is apoplast & second is symplast
4) One is tracheid & second is vessel

32) Nitrification is done in two steps. In first step NH_3 is converted into nitrite and in second step nitrite is converted into nitrate by
1) Nitrosomonas & Nitrococcus respectively
2) Nitrosomonas & Nitrobacter respectively
3) Nitrococcus & Nitrobacter respectively
4) Both 2 & 3

33) The evidence that during photosynthesis oxygen comes from water
1) Photosynthetic bacteria employ H_2S & CO_2 to form carbohydrates , water and sulphur
2) Isolated illuminated chloroplasts release oxygen if provided with potassium ferrocyanide
3) Isotopic 180 provided as H2 180 appears as 1802 liberated in photosynthesis
4) All the above

34) CAM plants do not show photorespiration due to
1) Keeping stomata closed during day time
2) Using PEP carboxylase
3) Fixing CO_2 into organic acid in night and releasing Co_2 during day
4) Performing Calvin cycle at night

35) How many molecules of NADH are produced when four molecules of phosphoglyceraldehyde are converted into four molecules of pyruvate ?
1) 2 2) 6 3) 8 4) 4

36) Interfascicular cambium and cork cambium are able to divide and produce cells that once again lose the capacity to divide but mature to perform specific function. This phenomenon is called
1) Differentiation
2) Dedifferentiation
3) Redifferentiation
4) Heterophylly

37) Vermiform appendix is part of
1) Reproductive system
2) Alimentary canal
3) Vascular system
4) Nervous system

38) Which group of three of following statements (1-5) contains all the three statements regarding beriberi ?
1) A crippling disease prevalent among the native population of Africa
2) A deficiency disease caused by lack of thiamine
3) A nutritional disorder in infants and young children
4) Occurs in those countries where the staple diet is polished rice
5) The symptoms are pain from neuritis, paralysis muscle wasting, progressive oedema, mental deterioration and finally heart failure
A) 2,4,5 B) 1,2,4 c) 1,3,5 D) 2,3,5

39) Gaseous (O2 & CO2) exchange between alveoli and blood, and blood and tissues takes place by
A) Simple diffusion
B) Facilitated diffusion
C) active transport
D) All of the above

40) Match the columns I & II and choose the correct combination from the options given

Column I	Column II
a) Eosinophils	1) Involved ininflamma tory reaction
b) Basophils	2) Allergic reactions
c) Neutrophils	3) Responsible for immune response
d) Lymphocytes	4) Phagocytic cells
e) Monocytes	5) Gas transport

A) a-4,b-5,c-1,d-2,e-3
B)a-2,b-1,c-4,d-3,e-5
C) a-1,b-2,c-3,d-4,e-3
D) a-2,b-1,c-4,d-3,e-4

41) Match the columns I & II , and choose the correct combination from the options given

Column I	Column II
a) Superior Vena Cava	p) Carries deoxygenated blood to lungs
	q) Carries oxygenated blood from lungs
b) Inferior Vena Cava	r) Brings deoxygenated blood from lower parts of body to right atrium
c) Pulmonary Artery	
d) Pulmonary Vein	t) Brings deoxygenated blood from upper parts of body into right atrium

1) a-q,b-t,c-r,d-p 2) a-t,b-p,c-q,d-r
3) a-t,b-r,c-p,d-q 4) a-t,b-p,c-r,d-q

42) Match the columns

Column I	Column II
a) Uremia	1) Excess of protein level in urine
b) Haematuria	2) Presence of high ketone bodies in urine
c) Ketonuria	3) Presence of blood cells of urine
d) Glycosurria	4) Presence of glucose in urine
e) Proteinuria	5) Presence of excess urea in blood

A) a-2, b-1,c-3, d-4, e-5
B) a-3, b-5, c-2, d-1, e-4
c) a-5, b-3, c-4, d-2, e-1
D) a-5, b-3, c-2, d-4, e-1

43) The entire process of response to peripheral nervous stimulation , that occurs involuntarily, i.e without conscious effort or thought and requires the involvement of a part of CNS is called a
1) Limbic system
2) Sensory reception
3) Reflex arc 4) Reflex action

44) During transmission of nerve impulse through a nerve fiber , the potential on the inner side of plasma membrane would change
1) First negative , then positive & continue to be positive
2) First positive, then negative & continue to be negative
3) First positive, then negative & again back to positive
4) First negative , then positive & again back to negative

45) A pregnant female delivers a baby who suffer from stunted growth, mental retardation low intelligence quotient & abnormal skin. This is the result of
1) Cancer of the thyroid gland
2) Over secretion of pars distalis
3) Deficiency of iodine in diet
4) Low secretion of growth hormone

46) The two cells at which pollen grains are discharged are
1) Larger generative cell & smaller vegetative cell
2) Larger vegetative cell & smaller body cell
3) Smaller vegetative cell & larger body cell
4) Smaller generative cell & larger vegetative cell

47) Minerals required for the germination of pollen grains on stigma are
1) Ca, B 2) Mn, Ca
3) N, S 4) Fe, Ca

48) The chemical complex which controls the chemotropic movement of Pollen tube in style is
1) K+, salts, amino acids
2) Organic acids , K+
3) Ca,B inositol sugar complex
4) Phenols & lignins

49) When pollen grains of a flower fall on the stigma of another flower of the same plant, this condition is called
1) Genetically self-pollination
2) Genetically self-pollination & ecologically cross pollination
3) Ecologically cross-pollination
4) Genetically cross-pollination and ecologically self-pollination

50) When the body of he ovule , the embryo sac, and the micropyle lie at right angles to the funiculus , the ovule is called
1) Amphitropous 2) Anatropous
3) Campylotropous 4) Hemianatropous

51) Umbilical cord suspends embryo in amniotic cavity and is attached to the midgut region of the embryo. In eutherians, this umbilical cord is formed of the stalk of
1) Yolk sac & amnion
2) Allantois & chorion
3) Yolk sac & chorion
4) Allantois & Yolk sac

52) Find the incorrect match with respect to increase in the levels of following hormones :
1) Oxytocin- Uterine contraction during labor
2) Prolactin- Lactation after child birth
3) Progesterone- Uterine contraction
4) Luteinizing hormone- Stimulates ovulation

Key

24) 1 25) 3 26) 3 27) 4 28) 4 29) 4 30) 4 31) 3 32) 4 33) 4 34) 3 35) 4 36) 3 37) 2 38) 1 39) 1 40) 4 41) 3 42) 4 43) 4 44) 4 45) 3 46) 4 47) 1 48) 3 49) 2 50) 4 51) 2 52) 3

ఇబ్రహీంపట్నంలో ఘనంగా స్వచ్ఛ సర్వేక్షణ్

❖ వార్డుల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించిన కౌన్సిలర్లు

ఇబ్రహీంపట్నం, నమస్తేతెలంగాణ: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా ఇబ్రహీంపట్నం నగరపంచాయతీ పరిధిలోని 5, 14వార్డుల్లో గురువారం కౌన్సిలర్లు బండి విజయనిర్మల, నీలం శ్వేత ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. అనంతరం ఆయా వార్డుల్లో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి పలు చోట్ల ముగ్గులు వేసి అలంకరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ.. ప్రజలు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాలు శుభ్రంగా ఉండకపోవడం వల్ల తరుచూ రోగాలు వ్యాపించే అవకాశముందని అన్నారు. సంపూర్ణ పారిశుధ్యం కోసం ప్రభుత్వం నగరపంచాయతీల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని చేపడుతుందని అన్నారు.



5వ వార్డులో ర్యాలీ నిర్వహిస్తున్న కౌన్సిలర్ శ్వేత, మహిళలు

అందులో భాగంగానే ప్రజల్లో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంచే కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా ఆయా వార్డులకు సంబంధించి మహిళలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేశారు. వారుకూడా స్వయంగా పారిశుధ్య పనుల్లో పాల్గొని ఆయా వార్డుల్లో ముగ్గులు వేశారు. కార్యక్రమంలో మహిళాసంఘాలు, మెప్మా సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


యాచారం అంబేద్కర్‌చౌరస్తా వద్ద పాటలు పాడుతున్న కళాకారులు

ప్రభుత్వ పథకాలపై కళాజాత

యాచారం: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక సారధి కళాకారుల బృందం గురువారం యాచారంలో పర్యటించింది. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలను వివరిస్తూ కళాకారులు తమ ఆటపాటలతో ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కళారూకాల ద్వారా ప్రజలను కోరారు. కార్యక్రమంలో కళాకారులు జిలమోని యాదయ్య, మేడిపల్లి నర్సింహ, శివరాల కృష్ణ, గడ్డం సంతోష, రాజు, షాలిని, సిందూ, వసంతలక్ష్మి, భిక్షనాయక్ తదితరులున్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

యాచారం: మండల సర్వసభ్య సమావేశాన్ని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఉష, ఎంపీపీ జ్యోతినాయక్ గురువారం వేర్వేరు ప్రకటనలో తెలిపారు. సర్వసభ్య సమావేశానికి మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలతోపాటు మండలస్థాయి అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మంచాల: ప్రభుత్వ పథకాలను అర్హులైన గొర్రెలకాపరులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని గొర్రెల కాపరుల సంఘం సొసైటీ అధ్యక్షుడు చిందం జంగయ్య అన్నారు. గురువారం మండలంలోని ఆరుట్ల గ్రామంలో మార శ్రీశైలం పొలం వద్ద గొర్రెల షెడ్డు నిర్మాణ పనులను కొబ్బరికాయకొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ.. కుర్మయాదవ కులస్తులకు ప్రభుత్వం గొర్రెలను అందజేయడమే కాకుండా వాటి సంక్షేమానికి గొర్రెలషెడ్డుకు రూ.52600లను అందజేస్తుందని చెప్పారు. వాటితో పాటు గొర్రెలు, మేకలకు ఎలాంటి వ్యాధులు సోకినా వెంటనే పశువైద్యాధికారులు రైతుల వద్దకు వచ్చి ఉచితంగా వైద్యం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సభ్యులు చిందం మల్లయ్య, రెడమోని మల్లేశ్, జంగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింహ పాల్గొన్నారు.


గొర్రెల షెడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న సంఘం సభ్యులు



ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ పాలకవర్గం రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, డైరెక్టర్లతో కలిసి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ డండేటికార్ రవి, డైరెక్టర్లు లక్ష్మణ్, జగదీష్, యాదయ్యగౌడ్, కిషన్‌రెడ్డి, జంగయ్య యాదవ్, అనసూయ, జహీర్, బుచ్చిరెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి తదితరులున్నారు.
- ఇబ్రహీంపట్నంరూరల్



అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని బాటసింగారం రైతు సేవా సహకార సంఘం 2018 సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘం కార్యాయలంలో గురువారం చైర్మన్ విఠల్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సాయబోని లక్ష్మీనారాయణ, డైరక్టర్లు సుధాకర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రంగయ్య, అంజయ్య, ఎండీ ముకుంద, మేనేజర్ ఐలేశ్ పాల్గొన్నారు.
- అబ్దుల్లాపూర్‌మెట్



మంచాల మండలంలోని జాపాల గ్రామానికి చెందిన టీఆర్‌ఎస్వీ నాయకులు నౌసు హరిప్రసాద్, నానిలు గురువారం ఎమ్మెల్యే కిషన్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.
- మంచాల

మేడిపల్లి ప్రాథమిక పాఠశాలలో నోటుపుస్తకాల పంపిణీ

యాచారం : మండల పరిధిలోని మేడిపల్లి ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో పొద్దుటూరి రామలింగయ్య గుప్తా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను అందజేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పొద్దుటూరి రవీందర్ గుప్తా మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే కష్టపడి చదువుకోవాలన్నారు. కష్టపడి చదివే పేద విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలందిస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పుట్టపాక లక్ష్మణ్‌రావు, ఫౌండేషన్ కోశాధికారి సురేందర్‌గుప్తా, విశ్రాంత ఉపాధ్యాయుడు పాపిరెడ్డి తదితరులున్నారు.


విద్యార్థులకు నోటుపుస్తకాలు అందజేస్తున్న రవీందర్‌గుప్తా

నాలుగో విడుత హరితహారానికి మొక్కలు సిద్ధం చేయాలి

- తులేకలాన్ నర్సరీని పరిశీలించిన అటవీశాఖ డివిజన్ అధికారి జానకిరాం

ఇబ్రహీంపట్నంరూరల్: నాలుగో విడుత హరితహారంలో భాగంగా నాటేందుకు మొక్కలను నర్సరీల్లో ఇప్పటి నుంచే సిద్ధం చేయాలని అటవీశాఖ డివిజనల్ అధికారి జానకిరాం అన్నారు. గురువారం మండలంలోని తులేకలాన్‌లో వననర్సరీని సీసీఎప్ సిద్ధానందతో కలిసి ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత హరితహారంలో మిగిలిపోయిన మొక్కలను జాగ్రత్తగా సంరక్షించడంతోపాటు వచ్చే హరితహారం నాటికి మొక్కలు సిద్ధం చేసే విధంగా ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ భాస్కరాచారి, బీట్‌ఆఫీసర్ జంగారావు, టీఏలు శ్రీనివాస్‌రెడ్డి, అశోక్ తదితరులున్నారు.


తులేకలాన్‌లోని వననర్సరీని పరిశీలిస్తున్న అటవీశాఖాధికారులు

లూయిబ్రెయిల్‌కు ఘన నివాళి


లూయిబ్రెయిల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ జ్యోతినాయక్ తదితరులు

యాచారం: మండల కేంద్రంలోని వికలాంగుల భవనంలో గురువారం అంధుల లిపి నిర్మాత లూయిబ్రెయిల్ జయంతిని వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు కాళ్ల జంగయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీపీ జ్యోతినాయక్, ఎంపీడీఓ ఉష, వ్యవసాయాధికారి సంధీప్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై బ్రెయిల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. అంధుల లిపికోసం లూయిబ్రెయిల్ చేసిన కృషి మరువలేనిదన్నారు. బ్రెయిలీలిపితో ఎంతోమంది అంధులు ఉన్నత చదువులు చదివి విజ్ఞానవంతులుగా ఎదిగారన్నారు. ఆయనను దివ్యాంగులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ నాయకులు శ్రీనివాస్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి

- ఇన్‌చార్జి సర్పంచ్ స్వరూపరెడ్డి

హయత్‌నగర్: ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని రాగన్నగూడ ఇన్‌చార్జి సర్పంచ్ బద్ధం స్వరూపావెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం ఆమె అధ్యక్షతన గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. ఈ సభకు పాలకవర్గ సభ్యుల గైర్హాజరుతో ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. ఆయా కాలనీల్లోని ప్రజా సమస్యలపై సభలో వివరించేందుకు వచ్చిన స్థానికులు నిరాశకు గురైయ్యారు. గత సమావేశంలో చేసిన తీర్మానాల పనులు ఇప్పటి వరకూ ఎందుకు ప్రారంభించ లేదని ప్రజలు ప్రశ్నించారు. ఈ సందర్భంగా స్వరూపరెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తానన్నారు. ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలపై ఇప్పటికే అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామ ప్రగతిలో ప్రజలు భాగస్వామ్యులు కావాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు చెరుకు రఘునాథ్ గౌడ్, చెవుల ఉమా, వార్డు సభ్యులు యాదగిరి, రాజేశ్, వెంకట్‌రెడ్డి, బాలమ్మ, కార్యదర్శి తేజ్‌సింగ్ నాయక్, ప్రజలు పాల్గొన్నారు.



యాచారం సహకార సంఘం కార్యాలయంలో గురువారం ఆ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను డైరెక్టర్ల సమక్షంలో చైర్మన్ నాయిని సుదర్శన్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సీఈఓ నాగరాజు, డైరెక్టర్లు బాల్‌రెడ్డి, ధానయ్య తదితరులున్నారు.
- యాచారం

చేవెళ్ల
ntnews.com ntrangareddy.com

నిరంతర విద్యుత్ సరఫరాపై రైతుల హర్షం

★ టీఆర్ఎస్ శంకర్‌పల్లి పట్టణ కార్యదర్శి రాజేశ్వర్‌గౌడ్



శంకర్‌పల్లి: కొత్త సంవత్సరం కానుకగా 24 గంట విద్యుత్ సరఫరాతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని టీఆర్ఎస్ శంకర్‌పల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్‌గౌడ్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అంధకారమే తప్ప వెలుగులు ఉండవన్న సీమాంధ్ర నాయకులకు ఇది ఒక చెంపపెట్టులాంటిదని పేర్కొన్నారు. నిరంతరం రైతుల కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి రైతు పక్షపాతి అని రుజువయిందన్నారు. రాష్ట్రం ఆవిర్భవించిన 6 నెలల్లోనే కోతలు లేని కరెంట్ సరఫరా చేశారన్నారు. ఇప్పుడు తెలంగాణ మాత్రమే వ్యవసాయానికి 24గంటలు ఉచితంగా కరెంటును అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా చరిత్ర సృష్టించబోతున్న దని తెలిపారు. రైతుల కరెంటును పొదుపుగా వాడుకొని భూగర్భ జలాలు కాపాడుకొని బంగారు పంటలు పండించుకోవాలన్నారు. ఇప్పటికే ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం రుణ మాఫీ చేశారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి ప్రతీ రైతు ఖాతాలో విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయడానికి ఎకరాకు రూ.4వేలు జమ చేయనున్నారని చెప్పారు. భూ రికార్డుల ప్రక్షాళన చేపట్టి రైతుల భూములకు పక్కా పాస్ బుక్కులు అందజేయడానికి ముఖ్యమంత్రి ఈ కార్యక్రమం చేపట్టారని తెలిపారు. గోదావరి నదిపై కొత్త ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టి లక్షల ఎకరాలకు సాగు నీటిని అందించడానికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. మిషన్ కాకతీయ పథకం ద్వారా గ్రామాల్లో ఉన్న చెరువులలో పూడిక తీయించి.. వాటికి పూర్వ వైభవం తెచ్చారని.. దీంతో సాగు పెరగడమేకాక, భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు.

పశువుల ఆరోగ్యంపై రైతులు జాగ్రత్తగా ఉండాలి

★ మండల పశువైద్యాధికారి కార్తీక్



లక్ష్మారావుగూడలో పశువుకు టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

షాబాద్: గ్రామాల్లో రైతులు పశువుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని షాబాద్ మండల పశువైద్యాధికారి కార్తీక్ అన్నారు. గురువారం లక్ష్మారావుగూడ, గోపిగడ్డ, కుర్వగూడ, బోనగిరిపల్లి, కొమరబండ తదితర గ్రామాల్లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువుల వ్యాధుల బారిన పడకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనారోగ్యానికి గురైన వెంటనే దవాఖానకు తీసుకురావాలని సూచించారు. గ్రామాల్లో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకుని తమ పశువులకు వైద్యం చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సంపత్, విజయ్, శ్రీను, కిష్టయ్య, లతీఫ్, కృష్ణమూర్తి ఉన్నారు.



షాబాద్: నగరంలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ పట్నం నరేందర్‌రెడ్డి తదితరులు

11న జనవాడ ఎంపీటీసీ ఉప ఎన్నికలు

శంకర్‌పల్లి : జనవాడ ఎంపీటీసీ ఉప ఎన్నికలు ఈ నెల 11న జరుగనున్నాయి. గతంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థి మైసయ్య ఎంపీటీసీగా విధులు నిర్వహించాడు. గత నెలలో ఆయన తన పదవికి రాజీనామా చేయడంతో ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎల్.మల్లేశ్‌గౌడ్, కాంగ్రెస్ తరఫున నరేందర్, టీడీపీ అభ్యర్థిగా జి.చరన్‌సింగ్, బీజేపీ అభ్యర్థులుగా శ్రీకాంత్, కుమార్ నామినేషన్‌లు దాఖలు చేశారు. కాగా నామినేషన్ల ఉపసంహరణ ఈ నెల 6లోపు చేసుకోవచ్చని ఎన్నికల అధికారి జగన్‌రెడ్డి తెలిపారు.

ఎస్ఐ క్రాంతికుమార్‌కు సీఐగా ఉద్యోగోన్నతి



ఎస్ఐ క్రాంతికుమార్‌ను సన్మానిస్తున్న సర్పంచ్ శ్రీధర్

శంకర్‌పల్లి: శంకర్‌పల్లి ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న క్రాంతికుమార్‌కు ఇటీవల సీఐగా పదోన్నతిని కల్పించినందుకు సర్పంచ్ శ్రీధర్ గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 15 నెలలుగా ఎస్ఐ క్రాంతికుమార్ మండల ప్రజలతో కలుపుగోలుగా ఉంటూ శాంతిభద్రతలను కాపాడుతూ వచ్చారని కొనియాడారు. ఆయన హయాంలో ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా సంతోషంగా ఉన్నారని తెలిపారు. స్టేషన్‌కు వచ్చేవారిని ప్రేమతో పలుకరిస్తూ సమస్యలను పరిష్కరించారని చెప్పారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు మధు, రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ గోపాల్, టీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు దుర్గాప్రసాద్, నాయకులు శ్రీరాములు, అఫ్జల్ ఉన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి



ఆర్డీఓ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందిస్తున్న ప్రభుత్వ బీసీ వసతి గృహం విద్యార్థులు

చేవెళ్ల, నమస్తే తెలంగాణ: చేవెళ్లలో ఉన్న ప్రభుత్వ బీసీ వసతి గృహంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని విద్యార్థులతో కలిసి విద్యార్థి సంఘం నాయకులు గురువారం చేవెళ్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందించారు. అన్నంలో పురుగులు వస్తున్నాయని, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని ఫిర్యాదు చేశారు. తాము దీనిపై ప్రశ్నిస్తే వసతి గృహం అధికారులు, సిబ్బంది పట్టించుకోకపోగా తమపై మండిపడుతున్నారని విద్యార్థులు ఆర్డీఓ ముందు వాపోయారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు రాఘవేందర్, చంద్రశేఖర్, సాయికుమార్ ఉన్నారు.

స్వచ్ఛభారత్‌లో భాగస్వాములు కావాలి

★ కుమ్మరిగూడ సర్పంచ్ రాములుగౌడ్



కుమ్మరిగూడలో రోడ్లను శుభ్రం చేస్తున్న సర్పంచ్ రాములుగౌడ్ తదితరులు

షాబాద్ : స్వచ్ఛభారత్ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కుమ్మరిగూడ సర్పంచ్ నందిగామ రాములుగౌడ్ అన్నారు. గురువారం కుమ్మరిగూడ గ్రామంలో వార్డు సభ్యులతో కలిసి గ్రామ సభ నిర్వహించారు. అనంతరం గ్రామంలో రోడ్లను శుభ్రం చేసి స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ప్రతిఒక్కరూ తమ ఇంటి పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని సూచించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. గ్రామంలో వీధి దీపాలు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఎవరి పరిసరాలను వారే శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాలు, మహిళా సంఘాలు భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ దశలవారీగా అమలు చేసేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పోనమోని పోచయ్యయాదవ్, టీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు క్యామ నారాయణ, వార్డు సభ్యులు గవ్వల సత్తయ్య, నర్సింహులు, జంగయ్య ఉన్నారు.

సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో నడువాలి



చేవెళ్లలోని రైతు బజారు కేంద్రంలో సావిత్రిబాయి పూలేకు నివాళి

చేవెళ్ల, నమస్తే తెలంగాణ: ప్రతిఒక్కరూ సావిత్రిబాయి పూలే చూపిన మార్గంలో నడవాలని దివ్యాంగుల హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహ, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అశోక్ తెలిపారు. గురువారం చేవెళ్లలోని రైతు బజారు కేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు.

'ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి'



లబ్ధిదారుకు చెక్కును అందిస్తున్న తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి

శంకర్‌పల్లి రూరల్: ప్రభుత్వ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం శంకర్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంలో 30 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల ఎంఆర్ఐ నర్సింహులు, వీఆర్వో నర్సింహారెడ్డి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన



చిన్నారికి చికిత్స చేస్తున్న వైద్యురాలు

చేవెళ్ల, నమస్తే తెలంగాణ: చేవెళ్లలోని పట్నం మహేందర్‌రెడ్డి కళాశాలలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చిందని వైద్యశాల డైరెక్టర్ విద్యాసాగర్, ప్రిన్సిపాల్ హనుమంతరాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. దవాఖానలో చిన్నపిల్లలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి.. పోషకాహారం లోపంతో బాధపడే చిన్నారులకు మల్టీ విటమిన్ సప్లిమెంట్లు ఇవ్వడం జరిగిందన్నారు. కంటి, చెవి ఇతర వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు.



మొయినాబాద్: 84 గ్రామాల ప్రజలకు గుదిబండగా మారిన జీఓ 111ను ఎత్తివేసేవరకు ప్రజలంతా ఉద్యమానికి సిద్ధం కావాలని షాబాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని అంజనాదేవి గార్డెన్‌లో అఖిలపక్ష సమావేశం నిర్వహించగా 84 గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు సామాజిక సేవలో పాల్గొనాలి

★ పశుసంవర్ధక శాఖ డివిజన్ అధికారి మధుసూదన్



అధికారి మధుసూదన్‌తో వనపర్తి జిల్లా ఉద్యాన శాఖ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు

చేవెళ్ల, నమస్తే తెలంగాణ: విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని చేవెళ్ల పశుసంవర్ధక శాఖ డివిజన్ అధికారి మధుసూదన్ అన్నారు. గురువారం చేవెళ్లలో ఉన్న డివిజన్ పశుసంవర్ధక శాఖ కార్యాలయం వనపర్తి జిల్లా ఉద్యాన శాఖ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు ఫీల్డ్ విజిట్ నిమిత్తం ఇక్కడికి వచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు మౌనిక, శ్వేత, రవళి, పూజ, చిట్టి, అఖిల పాల్గొన్నారు.

తండ్రి మందలించాడని.. యువకుడి ఆత్మహత్య



మృతుడు ప్రమోద్

శంకర్‌పల్లి రూరల్: తండ్రి తిట్టినందుకు మనస్తాపానికి గురై ఓ యువకుడు ఉరేసుకున్న సంఘటన శంకర్‌పల్లి మండలం మోకిల గ్రామంలో బుధవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మోకిల గ్రామానికి చెందిన పాపగారి ప్రమోద్(24) కొన్ని రోజుల క్రితం కారు కొనుగోలు చేసి డ్రైవింగ్ చేస్తున్నాడు. కాగా కొన్ని రోజులుగా కారు నడుపకుండా ఇంటి వద్దే ఉండటంతో తండ్రి దాసు కారు నడుపకుండా ఖాళీగా ఎందుకున్నావని మందలించాడు. దీంతో మనస్తాపానికి గురైన ప్రమోద్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. తల్లి సుశీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రాంరెడ్డి తెలిపారు.

మరిన్ని కాలనీలకు..

అర్బన్ భగీరథుడు



అందుబాటులోకి మరో ఏడు రిజర్వాయర్లు

నేడు ప్రారంభించనున్న మంత్రి కేటీఆర్

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ

ఇంటింటికీ నల్లా కనెక్షన్ల ద్వారా సమృద్ధిగా నీరందించే లక్ష్యంతో పట్టణ భగీరథ పథకానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం ఈ ఫలాలను దశల వారీగా గ్రేటర్ ప్రజలకు అందిస్తున్నది. గ్రేటర్‌లో విలీనమైన శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, అల్వాల్, కాప్రా, ఉప్పల్, ఎల్బీనగర్, ఆర్‌సీపురం, పటాన్‌చెరు కలిపి పది మున్సిపల్ సర్కిళ్ల ప్రజల దాహార్తి తీర్చేందుకు శాశ్వత పరిష్కారంగా ప్రభుత్వం రూ. 1900కోట్ల హడ్కో నిధులతో తాగునీటి ప్రాజెక్టును చేపట్టింది. నిత్యం 750 మిలియన్ లీటర్ల సరఫరాతో అదనంగా లక్ష కనెక్షన్లు, దాదాపు 50 లక్షల మందికి మెరుగైన నీటి సరఫరాయే లక్ష్యంగా 1800 కిలోమీటర్ల పైపులైన్, 56చోట్ల భారీ స్టోరేజీ రిజర్వాయర్ల పనులు మొదలుపెట్టింది. ఇందులో భాగంగా రికార్డు సమయంలో పూర్తి చేసిన పనుల ఫలాలను వెనువెంటనే ప్రజలకు అందించాలని నిర్ణయించింది.

తొలి ఫలాలు..

గోపన్‌పల్లి, నల్లగండ్ల, కేపీహెచ్‌బీ ఫేజ్-4, హుడా మియాపూర్ ప్రాంతంలో తడారిన గొంతులకు జలధారలు అందించారు. రెండో విడతలో స్నేహపురికాలనీ, కైలాసగిరి రిజర్వాయర్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ తరుణంలోనే శుక్రవారం ఎల్బీనగర్ సర్కిళ్ల పరిధిలో నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న ఏడు రిజర్వాయర్లను ఐటీ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రారంభించనున్నారు. ఈ రిజర్వాయర్ల నుంచి నల్లా తిప్పి సమీప ప్రాంతాల ప్రజలకు సమృద్ధిగా నీరందించే ప్రక్రియకు ఉదయం 10 గంటల సమయంలో సాహెబ్‌నగర్‌లో మంత్రి కేటీఆర్ శ్రీకారం చుట్టనున్నారు.

సాహెబ్‌నగర్ (ఈఎల్‌ఎస్ఆర్)

సామర్థ్యం **1** మిలియన్ లీటర్లు
వ్యయం -**1.30**కోట్లు
పైపులైన్ నెట్‌వర్క్ ఇన్‌లెట్ మెయిన్ (**400**ఎంఎం డయా పైపులైన్)
ఔట్‌లెట్ మెయిన్ పైపులైన్ (**450** ఎంఎం డయా)
డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ (**100** నుంచి **400**ఎంఎం డయా) - **3**కిలోమీటర్లు
లబ్ధి జరిగే ప్రాంతాలు : హనుమాన్‌నగర్, అగ్రికల్చరల్ కాలనీ, విశ్వేశ్వరయ్య కాలనీ

హడ్కో పథకం స్వరూపం ఇదీ..!

ప్రాజెక్టు అంచనా వ్యయం	రూ. 1900కోట్లు (హడ్కో 1700కోట్లు, ప్రభుత్వం 200కోట్లు)
చేపట్టిన రిజర్వాయర్లు	56
రిజర్వాయర్ల నిల్వ సామర్థ్యం	1 మిలియన్ లీటర్ల నుంచి 22 మిలియన్ లీటర్ల వరకు
మొత్తం నీటి నిల్వ సామర్థ్యం	270 మిలియన్ లీటర్లు (ఎంఎల్)
ట్రంక్ మెయిన్స్ (600ఎంఎం)	138 కిలోమీటర్లు
డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ (100 టూ 500 ఎంఎం)	1850 కిలోమీటర్లు
లబ్ధి పొందే జనాభా	35 లక్షలు
ప్రస్తుతం నీటి సరఫరా	105 మిలియన్ గ్యాలన్ ఫర్ డే (ఎంజీడీ)
ప్రాజెక్టు పూర్తితో జరిగే సరఫరా	146 ఎంజీడీలు
కొత్తగా నల్లా కనెక్షన్లు పొందే వారి సంఖ్య	లక్ష

- నార్త్‌జోన్ పరిధిలో శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, పటాన్‌చెరు, ఆర్‌సీపురం
- ఈస్ట్ జోన్ పరిధిలో కాప్రా, అల్వాల్, కుత్బుల్లాపూర్
- సౌత్ జోన్ వైపు ఉప్పల్, ఎల్బీనగర్, గడ్డి అన్నారం
- వెస్ట్ జోన్ వైపు రాజేంద్రనగర్ ప్రాంతాల్లోని ప్రజలకు హడ్కో పథకం కింద సమృద్ధిగా నీరందించనున్నారు.



ఆటోనగర్ జీఎల్‌ఎస్ఆర్ రిజర్వాయర్

6 మిలియన్ లీటర్లు
వ్యయం -రూ. **6.867** కోట్లు
నల్లా కనెక్షన్ల సంఖ్య -**6300**
జనాభా పరిధి - **31, 500**
పైపులైన్ నెట్‌వర్క్ ఇన్‌లెట్ మెయిన్ (**600** ఎంఎం డయా)
ఔట్‌లెట్ మెయిన్ (**750/600/400**ఎంఎం డయా)
డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ (**100** నుంచి **350** ఎంఎం డయా) **65** కిలోమీటర్ల మేర
లబ్ధి పొందే ప్రాంతాలు - బాలాజీనగర్, త్యాగరాజనగర్, శివం హిల్స్, అంజలీ ఎన్‌క్లేవ్, శ్రీ కృష్ణ హిల్స్, పండరీనగర్, అకాశ్‌నగర్, ప్రగతీనగర్, వరదనగర్, కొలను శివారెడ్డి నగర్, దత్తాత్రేయ నగర్, సూర్యనగర్, హయత్‌నగర్ గ్రామం, శివశక్తి నగర్, హనుమాన్ నగర్, మిధానీనగర్, ఆనంద్‌నగర్, తిరుమల నగర్, షిర్డీ నగర్ ప్రాంతాల్లో మెరుగైన నీటి సరఫరా అందనుంది.

451.30 కి.మీ. పైపులైన్ వ్యవస్థ..

ఎల్బీనగర్, గడ్డి అన్నారం సర్కిళ్లలో గతంలోనీటి సరఫరా (డిస్ట్రిబ్యూషన్) వ్యవస్థ సరిగా లేనందున తాగునీటి కష్టాలు ఎదురయ్యాయి. 2, 3 రోజుల కొకసారి నీటి సరఫరా జరిగేది. ఇక్కడే ఈ రెండు సర్కిళ్ల పరిధిలో 12 రిజర్వాయర్లు, 451.30 కిలోమీటర్ల మేర పైపులైన్ వ్యవస్థను సర్కార్ ఏర్పాటు చేసింది. అప్పటి వరకు క్షీణించిపోయిన ఆర్‌సీసీ/ఏసీ, పీవీసీ పురాతన పైపులైన్ల స్థానం నూతన పైపులైన్ వ్యవస్థను ఏర్పాటైంది. తద్వారా ఈ రెండు సర్కిళ్ల పరిధిలోని ప్రజల క'న్నీటి' కష్టాలు తొలగిపోయాయి.

సాహెబ్‌నగర్ జీఎల్‌ఎస్ఆర్ రిజర్వాయర్

22మిలియన్ లీటర్ల సామర్థ్యం
వ్యయం : రూ. **16.60**కోట్లు
జనాభా పరిధి : **1, 10, 500**
నల్లా కనెక్షన్ల సంఖ్య -**9160**
పైపులైన్ నెట్‌వర్క్-ఇన్‌లెట్ మెయిన్ (**600**ఎంఎం డయా)
ఔట్‌లెట్ మెయిన్ (**1100/800**ఎంఎం డయా)
డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ (**100** టూ **500**ఎంఎం డయా) **25.49** కిలోమీటర్లు
లబ్ధి జరిగే ప్రాంతాలు : దిల్‌సుఖ్‌నగర్, పీ అండ్ టీ కాలనీ, గడ్డి అన్నారం, శంకేశ్వర్ బజార్, కోదండ రామనగర్, వివేకానంద నగర్, కమలానగర్, భవానీ నగర్, దుర్గానగర్, సాయి గణేష్ నగర్, విరాత్ నగర్, తిరుమల నగర్, న్యూ దత్తా నగర్, ప్రెస్ కాలనీ, న్యూ బాలాజీ నగర్, ఉదయ్‌నగర్, టీచర్స్ కాలనీ, ఆర్ కేఆర్ ఎన్‌క్లేవ్, శ్రీరమణాకాలనీ, బాలాజీనగర్, సిరిపురం, గ్రీన్ ల్యాండ్స్, ద్వారకనగర్, గణేశ్‌నగర్, శివగంగ, సాయి అయోధ్య నగర్, సాయి ప్రకాశ్‌నగర్, పీఆర్‌టీసీ కాలనీ, ఏపీఎస్‌బీ కాలనీ, షిర్డీ సాయినగర్ ప్రాంతాల్లో సమృద్ధి నీరు అందనుంది.





ప్రారంభం కానున్న రిజర్వాయర్లు

ప్రాంతం	సామర్థ్యం (మిలియన్ లీటర్లు/ఎంఎల్)
సాహెబ్‌నగర్	22.0 ఎంఎల్
సాహెబ్‌నగర్	1.0ఎంఎల్
వైదేహీనగర్	1.0ఎంఎల్
ప్రశాంతినగర్	2.0ఎంఎల్
ప్రశాంతినగర్	1.0ఎంఎల్
రైతుబజార్	2.0ఎంఎల్
ఆటోనగర్	6.0ఎంఎల్

రైతుబజార్ రిజర్వాయర్

సామర్థ్యం **2** మిలియన్ లీటర్లు
వ్యయం -**2.52** కోట్లు
నల్లా కనెక్షన్ల సంఖ్య-**4500**
జనాభా పరిధి -**22, 500**
పైపులైన్ నెట్‌వర్క్ ఇన్‌లెట్ మెయిన్ (**400**ఎంఎం డయా పైపులైన్ సామర్థ్యం)
ఔట్‌లెట్ (**500**ఎంఎం డయా)
డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ (**100** నుంచి **400** ఎంఎం డయా) **3.02** కిలోమీటర్లు
లబ్ధి జరిగే ప్రాంతాలు : హుడా సాయి నగర్, ద్వారకమయి నగర్, హైకోర్టు కాలనీ, శారదనగర్, భాగ్యలత నగర్, అరుణోద్యనగర్, డీర్ పార్కు కాలనీ



ప్రశాంతినగర్ -రిజర్వాయర్

2 మిలియన్ లీటర్ల సామర్థ్యం
వ్యయం : **2.26**కోట్లు
నల్లా కనెక్షన్లు - **2400**
జనాభా పరిధి -**24000**
పైపులైన్ నెట్‌వర్క్ ఇన్‌లెట్ మెయిన్ (**400**ఎంఎం డయా పైపులైన్)
ఔట్‌లెట్ మెయిన్ (**500** ఎంఎం డయా)
డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ (**100** నుంచి **400** ఎంఎం డయా) **12** కి.మీ.
లబ్ధి పొందే ప్రాంతాలు : వనస్థలిపురం, ప్రశాంతినగర్, ఎఫ్‌సీఐ కాలనీ, సీబీఐ కాలనీ, అభ్యుదయనగర్, న్యూ వెంకటరమణ కాలనీ

1 మిలియన్ లీటర్లు
వ్యయం -రూ. **132** కోట్లు
నల్లా కనెక్షన్ల సంఖ్య -**1200**
పైపులైన్ నెట్‌వర్క్ ఇన్‌లెట్ మెయిన్ (**400** ఎంఎం డయా పైపులైన్)
ఔట్‌లెట్ మెయిన్ (**450** ఎంఎం డయా పైపులైన్)
డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ (**100** టూ **400** ఎంఎం డయా) **8** కి.మీ.
లబ్ధి పొందే ప్రాంతాలు - వనస్థలిపురం, ప్రశాంతినగర్, ఎఫ్‌సీఐ కాలనీ, సీబీఐ కాలనీ, అభ్యుదయనగర్, న్యూ వెంకటరమణ కాలనీ

దివ్యాంగుల పార్కు.. ఇండోర్ స్టేడియం సైతం..

సిటీబ్యూరో: జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో దివ్యాంగుల కోసం మలక్‌పేట్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నేషనల్ పార్కు, సెన్సార్ బ్లాక్‌తోపాటు మూసారాంబాగ్‌లో ఇండోర్ స్టేడియాన్ని శుక్రవారం మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారు. మలక్‌పేట్ లూయిబ్రెయిలీ ఫ్లైఓవర్ మధ్యలో రూ. 1.77కోట్ల వ్యయంతో ఈ పార్కును, సెన్సార్ బ్లాక్‌ను ఏర్పాటు చేశారు. వినికిడిలోపం, మానసిక వైకల్యం, దృష్టిలోపం, ఆర్థోపెడిక్ తదితర సమస్యలతో వచ్చే దివ్యాంగుల సౌకర్యార్థం ఈ సెన్సార్ కేంద్రాన్ని జీహెచ్ఎంసీ నెలకొల్పింది. దీన్ని రూ. 52.10లక్షలతో నిర్మించారు. అలాగే రూ. 38లక్షలతో నాలుగు ప్రత్యేక చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇక్కడికొచ్చే రోగులకు నామమాత్రంగా రూ. 20నుంచి రూ. 50వరకు మాత్రమే ఫీజు వసూలు చేస్తారని అధికారులు తెలిపారు. యశోద వైద్యశాల, మలక్‌పేట్ రేస్‌కోర్స్, ఎల్ అండ్ టీ తదితర సంస్థల సహకారంతో ఇక్కడ సీసీ కెమెరాలను కూడా బిగించినట్లు వారు పేర్కొన్నారు. అలాగే, మూసారాంబాగ్ శ్రీపురం కాలనీలో రూ. 1.20కోట్లతో నిర్మించిన ఇండోర్ స్టేడియాన్ని కూడా మంత్రి ప్రారంభిస్తారన్నారు. ఈ స్టేడియం కోసం రూ. 60లక్షలు జీహెచ్ఎంసీ కేటాయించగా, మిగిలిన రూ. 60లక్షలు హైదరాబాద్ పార్లమెంటరీ అభివృద్ధి నిధుల నుంచి ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కేటాయించినట్లు వెల్లడించారు.

ఫేస్‌బుక్..

సామాజిక మాద్యమాల్లో ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యంనొందిన ఏకైక యాప్ ఫేస్‌బుక్. కోట్లాది మంది ఫేస్‌బుక్‌ని వినియోగిస్తున్నారు. ఇప్పుడు సొంత భాషలోనే ఫేస్‌బుక్‌ని వినియోగించుకునే అవకాశం కల్పిస్తున్నది. తెలుగు, హిందీ, గుజరాత్, బెంగాళి, మలయాళం, తమిళం ఇలా అన్ని ప్రాంతీయ భాషల్లోనూ వినియోగదారులు తమ అభిప్రాయాలను పంచుకోవచ్చు. ఇందుకోసం మల్టీలింగ్వల్ కంపోజర్‌తో ముందుకు వచ్చిన ఫేస్‌బుక్ వినియోగదారుల ఫేవరెట్ మొబైల్ యాప్‌గా మార్కులు కొట్టేసింది.



స్థానికతకే ఓటు

సోషల్ మీడియాలో లోకల్ లాంగ్వేజ్

ఆకట్టుకుంటున్న మొబైల్ యాప్స్

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ

ఇప్పుడు ప్రపంచమంతా అరచేతిలోనే, మారుమూల పల్లె నుంచి మహానగరం వరకు ప్రతి ఒక్కరి చేతిలోనూ స్మార్ట్ ఫోన్ కనిపిస్తుంది. సమాచార మార్పిడి మొదలు క్రయ విక్రయాల వరకు, వినోదం మొదలు విజ్ఞానం వరకు అన్నింటికీ వేదికగా స్మార్ట్ నిలుస్తున్నది.సాంకేతికాభివృద్ధి సాధించిన విజయమిది. మొబైల్ అప్లికేషన్స్ అంతగా మానవ జీవితాన్ని ప్రభావితం చేస్తున్నాయి. ఇప్పుడీ సేవలు స్థానిక భాషల్లోనూ అలరిస్తున్నాయి. పలు మొబైల్ యాప్స్ ప్రాంతీయ భాషల్లో వినియోగదారులకు దగ్గరవుతున్నాయి. స్మార్ట్ ఫోన్ వినియోగదారుల్లో 75 శాతం మంది స్థానిక భాషల్లోనే ఇతరులతో అనుసంధానమవుతున్నారు. స్థానిక భాషలు కొద్దికాలంలోనే డిజిటల్ ప్రపంచంలో పట్టు సాధించడం గమనార్హం. ఫేస్‌బుక్, క్రెడీహెల్త్, బెటర్ బటర్ వంటి పలు సామాజిక మాద్యమాలు ప్రాంతీయ భాషల్లో వినియోగదారులకు చేరువవుతున్నాయి. సొంత భాషల్లోనే ప్రపంచాన్ని పలకరించే అవకాశం కల్పిస్తున్నాయి. ఇంగ్లిషు, తెలుగు, హిందీ, గుజరాత్, బెంగాలి, మలయాళం, తమిళం ఇలా పలు భాషల్లో సేవలందిస్తున్న కొన్ని మొబైల్ యాప్స్ విశేషాలు పాఠకుల కోసం.

DocsApp

డాక్స్ యాప్..

ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది వినియోగదారులు వాడే డాక్స్ యాప్ ఇప్పుడు సరికొత్త ఫీచర్‌తో ముందుకు వచ్చింది. డాక్స్‌లో ఇప్పుడు హిందీ భాషను ఉపయోగించుకోవచ్చు. దేశంలోనే అత్యధికంగా మాట్లాడే భాషగా హిందీ కావడంతో డాక్స్ యాప్ హిందీని ప్రవేశపెట్టింది. మెట్రో నగరాలు తప్పా.. మిగిలిన అన్ని మెజార్టీ నగరాల్లోని వినియోగదారులు ఎక్కువగా హిందీకి ప్రాధాన్యతనిస్తుండడం గమనార్హం. మాహానగరాల్లో మాదిరి ఇంగ్లిష్ వినియోగం ఎక్కువగా ఉండడకపోవడమే ఇందుకు కారణం. 2, 3 టైర్ సిటీల్లో 40 శాతం మంది వినియోగదారులు హిందీ యాప్‌నే వినియోగిస్తుండడం గమనార్హం.

బెటర్ బటర్..

betterbutter

దేశంలోనే అత్యంత వైవిధ్యభరితమైన మొబైల్ యాప్ బెటర్ బటర్. 50వేలకు పైగా వంటకాలను పరిచేస్తున్న ఈ యాప్ ద్వారా వినియోగదారులు ఇంటి వంటను ఎంజాయ్ చేస్తున్నారు. కొత్త కొత్త వంటకాలను గురించి తెలుసుకోవడంతో పాటు తమకు నచ్చిన వంటకాలను ఇతరులతో పంచుకునే అవకాశమూ కల్పిస్తున్నది బటర్ బెటర్. ఇప్పుడిది 16 దేశాల్లోని ప్రాంతీయ రుచులు , స్థానిక చెఫ్‌లతో పరిచయం చేయిస్తున్నది. రెసిపీలను ఇంగ్లిష్, హిందీ, తమిళం, మరాఠీ భాషల్లో అందిస్తున్నది.


క్రెడిహెల్త్..

దేశంలోనే ప్రముఖ హెల్త్ కంపెనీగా పేరొందిన క్రెడిహెల్త్ అవసరమైన వైద్య సహకారాన్ని అందిస్తుంది. 360కిపైగా ఆసుపత్రులు, 30 వేల మంది వైద్యులతో ఇప్పటి వరకు దేశంలోని 10 ప్రముఖ నగరాల్లో క్రెడి హెల్త్ లక్షా ఎనభైబై వేల మందికి పైగా సేవలందించింది. ఈ సేవల్ని గ్రామీణ ప్రాంతాలకు విస్తరించే క్రమంలో భాగంగా క్రెడిహెల్త్ యాప్‌ని స్థానిక భాషల్లో పరిచయం చేసింది. మొబైల్ యాప్‌లో అన్ని ప్రాంతీయ భాషల్లో సమాచారాన్ని అందుబాటులో ఉంచడంతో పాటు, ప్రాంతీయ భాషల్లోనే యాప్ వినియోగించుకునేలా సిద్ధం చేసింది.



రోపాసో టీవీ..

సామాజిక మాద్యమాల్లో వీడియో కంటెంట్‌కి మంచి ఆదరణ లభిస్తున్నది. అలాంటి ఒకానొక మొబైల్ యాప్ రోపాసో టీవీ. ఈ అప్లికేషన్ హోమ్ మీడియో, ఫొటోలతో వినియోగదారులను ఆకట్టుకుంటున్నది. ప్రస్తుతం రోపాసో తెలుగుతో పాటు ఇతర ప్రాంతీయ భాషల్లోనూ అందుబాటులో ఉండడం గమనార్హం. మెజార్టీ ఆండ్రాయిడ్, ఐవోఎస్ వినియోగదారులు ప్రాంతీయ భాషల్లోనే ఈ యాప్‌ని వినియోగిస్తున్నారు.



మరిన్ని కాలనీలకు..
అర్బన్ భగీరథుడు

అందుబాటులోకి మరో ఏడు రిజర్వాయర్లు
నేడు ప్రారంభించనున్న మంత్రి కేటీఆర్

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ

ఇంటింటికీ నల్లా కనెక్షన్ల ద్వారా సమృద్ధిగా నీరందించే లక్ష్యంతో పట్టణ భగీరథ పథకానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం ఈ ఫలాలను దశల వారీగా గ్రేటర్ ప్రజలకు అందిస్తున్నది. గ్రేటర్‌లో విలీనమైన శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, అల్వాల్, కాప్రా, ఉప్పల్, ఎల్బీనగర్, ఆర్‌సీపురం, పటాన్‌చెరు కలిపి పది మున్సిపల్ సర్కిళ్ల ప్రజల దాహార్తి తీర్చేందుకు శాశ్వత పరిష్కారంగా ప్రభుత్వం రూ. 1900కోట్ల హడ్కో నిధులతో తాగునీటి ప్రాజెక్టును చేపట్టింది. నిత్యం 750 మిలియన్ లీటర్ల సరఫరాతో అదనంగా లక్ష కనెక్షన్లు, దాదాపు 50 లక్షల మందికి మెరుగైన నీటి సరఫరాయే లక్ష్యంగా 1800 కిలో మీటర్ల పైపులైన్, 56చోట్ల భారీ స్టోరేజీ రిజర్వాయర్ల పనులు మొదలుపెట్టింది. ఇందులో భాగంగా రికార్డు సమయంలో పూర్తి చేసిన పనుల ఫలాలను వెనువెంటనే ప్రజలకు అందించాలని నిర్ణయించింది.

తొలి ఫలాలు..

గోపన్‌పల్లి, నల్లగండ్ల, కేపీహెచ్‌బీ ఫేజ్-4, హుడా మియాపూర్ ప్రాంతంలో తడారిన గొంతులకు జలధారలు అందించారు. రెండో విడతలో స్నేహపురికాలనీ, కైలాసగిరి రిజర్వాయర్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ తరుణంలోనే శుక్రవారం ఎల్బీనగర్ సర్కిళ్ల పరిధిలో నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న ఏడు రిజర్వాయర్లను ఐటీ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రారంభించనున్నారు. ఈ రిజర్వాయర్ల నుంచి నల్లా తిప్పి సమీప ప్రాంతాల ప్రజలకు సమృద్ధిగా నీరందించే ప్రక్రియకు ఉదయం 10 గంటల సమయంలో సాహెబ్‌నగర్‌లో మంత్రి కేటీఆర్ శ్రీకారం చుట్టనున్నారు.



సాహెబ్‌నగర్ (ఈఎల్‌ఎస్‌ఆర్)

సామర్థ్యం **1** మిలియన్ లీటర్లు
వ్యయం -**1.30**కోట్లు
పైపులైన్ నెట్‌వర్క్ ఇన్‌లెట్ మెయిన్ (**400**ఎంఎం డయా పైపులైన్)
ఔట్‌లెట్ మెయిన్ పైపులైన్ (**450** ఎంఎం డయా)
డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ (**100** నుంచి **400**ఎంఎం డయా) - **3**కిలోమీటర్లు
లబ్ధి జరిగే ప్రాంతాలు : హనుమాన్‌నగర్, అగ్రికల్చరల్ కాలనీ, విశ్వేశ్వరయ్య కాలనీ

హడ్కో పథకం స్వరూపం ఇదీ..!

ప్రాజెక్టు అంచనా వ్యయం	రూ. 1900కోట్లు (హడ్కో 1700కోట్లు, ప్రభుత్వం 200కోట్లు)
చేపట్టిన రిజర్వాయర్లు	56
రిజర్వాయర్ల నిల్వ సామర్థ్యం	1 మిలియన్ లీటర్ల నుంచి 22 మిలియన్ లీటర్ల వరకు
మొత్తం నీటి నిల్వ సామర్థ్యం	270 మిలియన్ లీటర్లు (ఎంఎల్)
ట్రంక్ మెయిన్స్ (600ఎంఎం)	138 కిలోమీటర్లు
డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ (100 టూ 500 ఎంఎం)	1850 కిలోమీటర్లు
లబ్ధి పొందే జనాభా	35 లక్షలు
ప్రస్తుతం నీటి సరఫరా	105 మిలియన్ గ్యాలన్ ఫర్ డే (ఎంజీడీ)
ప్రాజెక్టు పూర్తితో జరిగే సరఫరా	146 ఎంజీడీలు
కొత్తగా నల్లా కనెక్షన్లు పొందే వారి సంఖ్య	లక్ష

- నార్త్‌జోన్ పరిధిలో శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, పటాన్‌చెరు, ఆర్‌సీపురం
- ఈస్ట్ జోన్ పరిధిలో కాప్రా, అల్వాల్, కుత్బుల్లాపూర్
- సౌత్ జోన్ వైపు ఉప్పల్, ఎల్బీనగర్, గడ్డి అన్నారం
- వెస్ట్ జోన్ వైపు రాజేంద్రనగర్ ప్రాంతాల్లోని ప్రజలకు హడ్కో పథకం కింద సమృద్ధిగా నీరందించనున్నారు.

451.30 కి.మీ. పైపులైన్ వ్యవస్థ..

ఎల్బీనగర్, గడ్డి అన్నారం సర్కిళ్లలో గతంలోనీటి సరఫరా (డిస్ట్రిబ్యూషన్) వ్యవస్థ సరిగా లేనందున తాగునీటి కష్టాలు ఎదురయ్యాయి. 2, 3 రోజుల కొకసారి నీటి సరఫరా జరిగేది. ఇక్కడే ఈ రెండు సర్కిళ్ల పరిధిలో 12 రిజర్వాయర్లు, 451.30 కిలోమీటర్ల మేర పైపులైన్ వ్యవస్థను సర్కార్ ఏర్పాటు చేసింది. అప్పటి వరకు క్షీణించిపోయిన ఆర్‌సీసీ/ఏసీ, పీవీసీ పురాతన పైపులైన్ల స్థానం నూతన పైపులైన్ వ్యవస్థను ఏర్పాటైంది. తద్వారా ఈ రెండు సర్కిళ్ల పరిధిలోని ప్రజల క'న్నీటి' కష్టాలు తొలగిపోయాయి.

సాహెబ్‌నగర్ జీఎల్‌ఎస్‌ఆర్ రిజర్వాయర్

22మిలియన్ లీటర్ల సామర్థ్యం
వ్యయం : రూ. **16.60**కోట్లు
జనాభా పరిధి : **1, 10, 500**
నల్లా కనెక్షన్ల సంఖ్య -**9160**
పైపులైన్ నెట్‌వర్క్-ఇన్‌లెట్ మెయిన్ (**600**ఎంఎం డయా)
ఔట్‌లెట్ మెయిన్ (**1100/800**ఎంఎం డయా)
డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ (**100** టూ **500**ఎంఎం డయా) **25.49** కిలోమీటర్లు
లబ్ధి జరిగే ప్రాంతాలు : దిల్‌సుఖ్‌నగర్, పీ అండ్ టీ కాలనీ, గడ్డి అన్నారం, శంకేశ్వర్ బజార్, కోదండ రామనగర్, వివేకానంద నగర్, కమలానగర్, భవానీ నగర్, దుర్గానగర్, సాయి గణేష్ నగర్, విరాత్ నగర్, తిరుమల నగర్, న్యూ దత్తా నగర్, ప్రెస్ కాలనీ, న్యూ బాలాజీ నగర్, ఉదయ్‌నగర్, టీచర్స్ కాలనీ, ఆర్‌కేఆర్ ఎన్‌క్లేవ్, శ్రీరమణాకాలనీ, బాలాజీనగర్, సిరిపురం, గ్రీన్ ల్యాండ్స్, ద్వారకనగర్, గణేశ్‌నగర్, శివగంగ, సాయి అయోధ్య నగర్, సాయి ప్రకాశ్‌నగర్, పీఆర్‌టీసీ కాలనీ, ఏపీఎస్‌బీ కాలనీ, షిర్డీ సాయినగర్ ప్రాంతాల్లో సమృద్ధి నీరు అందనుంది.



ఆటోనగర్ జీఎల్‌ఎస్‌ఆర్ రిజర్వాయర్

6 మిలియన్ లీటర్లు
వ్యయం -రూ. **6.867** కోట్లు
నల్లా కనెక్షన్ల సంఖ్య -**6300**
జనాభా పరిధి - **31, 500**
పైపులైన్ నెట్‌వర్క్ ఇన్‌లెట్ మెయిన్ (**600** ఎంఎం డయా)
ఔట్‌లెట్ మెయిన్ (**750/600/400**ఎంఎం డయా)
డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ (**100** నుంచి **350** ఎంఎం డయా) **65** కిలోమీటర్ల మేర
లబ్ధి పొందే ప్రాంతాలు - బాలాజీనగర్, త్యాగరాజనగర్, శివం హిల్స్, అంజలీ ఎన్‌క్లేవ్, శ్రీ కృష్ణ హిల్స్, పండరీనగర్, అకాశ్‌నగర్, ప్రగతీనగర్, వరదనగర్, కొలను శివారెడ్డి నగర్, దత్తాత్రేయ నగర్, సూర్యనగర్, హయత్‌నగర్ గ్రామం, శివశక్తి నగర్, హనుమాన్ నగర్, మిథానీనగర్, ఆనంద్‌నగర్, తిరుమల నగర్, షిర్డీ నగర్ ప్రాంతాల్లో మెరుగైన నీటి సరఫరా అందనుంది.



ప్రారంభం కానున్న రిజర్వాయర్లు

ప్రాంతం	సామర్థ్యం (మిలియన్ లీటర్లు/ఎంఎల్)
సాహెబ్‌నగర్	22.0 ఎంఎల్
సాహెబ్‌నగర్	1.0ఎంఎల్
వైదేహీనగర్	1.0ఎంఎల్
ప్రశాంతినగర్	2.0ఎంఎల్
ప్రశాంతినగర్	1.0ఎంఎల్
రైతుబజార్	2.0ఎంఎల్
ఆటోనగర్	6.0ఎంఎల్

రైతుబజార్ రిజర్వాయర్

సామర్థ్యం **2** మిలియన్ లీటర్లు
వ్యయం -**2.52** కోట్లు
నల్లా కనెక్షన్ల సంఖ్య-**4500**
జనాభా పరిధి -**22, 500**
పైపులైన్ నెట్‌వర్క్ ఇన్‌లెట్ మెయిన్ (**400**ఎంఎం డయా పైపులైన్ సామర్థ్యం)
ఔట్‌లెట్ (**500**ఎంఎం డయా)
డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ (**100** నుంచి **400** ఎంఎం డయా) **3.02** కిలోమీటర్లు
లబ్ధి జరిగే ప్రాంతాలు : హుడా సాయి నగర్, ద్వారకమయి నగర్, హైకోర్టు కాలనీ, శారదనగర్, భాగ్యలత నగర్, అరుణోద్యనగర్, డీర్ పార్కు కాలనీ



ప్రశాంతినగర్ -రిజర్వాయర్

2 మిలియన్ లీటర్ల సామర్థ్యం
వ్యయం : **2.26**కోట్లు
నల్లా కనెక్షన్లు - **2400**
జనాభా పరిధి -**24000**
పైపులైన్ నెట్‌వర్క్ ఇన్‌లెట్ మెయిన్ (**400**ఎంఎం డయా పైపులైన్)
ఔట్‌లెట్ మెయిన్ (**500** ఎంఎం డయా)
డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ (**100** నుంచి **400** ఎంఎం డయా) **12** కి.మీ.
లబ్ధి పొందే ప్రాంతాలు : వనస్థలిపురం, ప్రశాంతినగర్, ఎఫ్‌సీఐ కాలనీ, సీబీఐ కాలనీ, అభ్యుదయనగర్, న్యూ వెంకటరమణ కాలనీ

1 మిలియన్ లీటర్లు
వ్యయం -రూ. **132** కోట్లు
నల్లా కనెక్షన్ల సంఖ్య -**1200**
పైపులైన్ నెట్‌వర్క్ ఇన్‌లెట్ మెయిన్ (**400** ఎంఎం డయా పైపులైన్)
ఔట్‌లెట్ మెయిన్ (**450** ఎంఎం డయా పైపులైన్)
డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ (**100** టూ **400** ఎంఎం డయా) **8** కి.మీ.
లబ్ధి పొందే ప్రాంతాలు - వనస్థలిపురం, ప్రశాంతినగర్, ఎఫ్‌సీఐ కాలనీ, సీబీఐ కాలనీ, అభ్యుదయనగర్, న్యూ వెంకటరమణ కాలనీ



దివ్యాంగుల పార్కు.. ఇండోర్ స్టేడియం సైతం..

సిటీబ్యూరో: జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో దివ్యాంగుల కోసం మలక్‌పేట్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నేషనల్ పార్కు, సెన్సార్ బ్లాక్‌తోపాటు మూసారాంబాగ్‌లో ఇండోర్ స్టేడియాన్ని శుక్రవారం మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారు. మలక్‌పేట్ లూయీబ్రెయిలీ ఫ్లైఓవర్ మధ్యలో రూ. 1.77కోట్ల వ్యయంతో ఈ పార్కును, సెన్సార్ బ్లాక్‌ను ఏర్పాటు చేశారు. వినికిడిలోపం, మానసిక వైకల్యం, దృష్టిలోపం, ఆర్థోపెడిక్ తదితర సమస్యలతో వచ్చే దివ్యాంగుల సౌకర్యార్థం ఈ సెన్సార్ కేంద్రాన్ని జీహెచ్‌ఎంసీ నెలకొల్పింది. దీన్ని రూ. 52.10లక్షలతో నిర్మించారు. అలాగే రూ. 38లక్షలతో నాలుగు ప్రత్యేక చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇక్కడికొచ్చే రోగులకు నామమాత్రంగా రూ. 20నుంచి రూ. 50వరకు మాత్రమే ఫీజు వసూలు చేస్తారని అధికారులు తెలిపారు. యశోద వైద్యశాల, మలక్‌పేట్ రేస్‌కోర్స్, ఎల్ అండ్ టీ తదితర సంస్థల సహకారంతో ఇక్కడ సీసీ కెమెరాలను కూడా బిగించినట్లు వారు పేర్కొన్నారు. అలాగే, మూసారాంబాగ్ శ్రీపురం కాలనీలో రూ. 1.20కోట్లతో నిర్మించిన ఇండోర్ స్టేడియాన్ని కూడా మంత్రి ప్రారంభిస్తారన్నారు. ఈ స్టేడియం కోసం రూ. 60లక్షలు జీహెచ్‌ఎంసీ కేటాయించగా, మిగిలిన రూ. 60లక్షలు హైదరాబాద్ పార్లమెంటరీ అభివృద్ధి నిధుల నుంచి ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కేటాయించినట్లు వెల్లడించారు.

ఫేస్‌బుక్..

సామాజిక మాద్యమాల్లో ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యంనొందిన ఏకైక యాప్ ఫేస్‌బుక్. కోట్లాది మంది ఫేస్‌బుక్‌ని వినియోగిస్తున్నారు. ఇప్పుడు సొంత భాషలోనే ఫేస్‌బుక్‌ని వినియోగించుకునే అవకాశం కల్పిస్తున్నది. తెలుగు, హిందీ, గుజరాత్, బెంగాళి, మలయాళం, తమిళం ఇలా అన్ని ప్రాంతీయ భాషల్లోనూ వినియోగదారులు తమ అభిప్రాయాలను పంచుకోవచ్చు. ఇందుకోసం మల్టీలింగ్వల్ కంపోజర్‌తో ముందుకు వచ్చిన ఫేస్‌బుక్ వినియోగదారుల ఫేవరెట్ మొబైల్ యాప్‌గా మార్కులు కొట్టేసింది.



స్థానికతకే ఓటు

సోషల్ మీడియాలో లోకల్ లాంగ్వేజ్
ఆకట్టుకుంటున్న మొబైల్ యాప్స్

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ

ఇప్పుడు ప్రపంచమంతా అరచేతిలోనే, మారుమూల పల్లె నుంచి మహానగరం వరకు ప్రతి ఒక్కరి చేతిలోనూ స్మార్ట్ ఫోన్ కనిపిస్తుంది. సమాచార మార్పిడి మొదలు క్రయ విక్రయాల వరకు, వినోదం మొదలు విజ్ఞానం వరకు అన్నింటికీ వేదికగా స్మార్ట్ నిలుస్తున్నది.సాంకేతికాభివృద్ధి సాధించిన విజయమిది. మొబైల్ అప్లికేషన్స్ అంతగా మానవ జీవితాన్ని ప్రభావితం చేస్తున్నాయి. ఇప్పుడీ సేవలు స్థానిక భాషల్లోనూ అలరిస్తున్నాయి. పలు మొబైల్ యాప్స్ ప్రాంతీయ భాషల్లో వినియోగదారులకు దగ్గరవుతున్నాయి. స్మార్ట్ ఫోన్ వినియోగదారుల్లో 75 శాతం మంది స్థానిక భాషల్లోనే ఇతరులతో అనుసంధానమవుతున్నారు. స్థానిక భాషలు కొద్దికాలంలోనే డిజిటల్ ప్రపంచంలో పట్టు సాధించడం గమనార్హం. ఫేస్‌బుక్, క్రెడీహెల్త్, బెటర్ బటర్ వంటి పలు సామాజిక మాద్యమాలు ప్రాంతీయ భాషల్లో వినియోగదారులకు చేరువవుతున్నాయి. సొంత భాషల్లోనే ప్రపంచాన్ని పలకరించే అవకాశం కల్పిస్తున్నాయి. ఇంగ్లిషు, తెలుగు, హిందీ, గుజరాత్, బెంగాలి, మలయాళం, తమిళం ఇలా పలు భాషల్లో సేవలందిస్తున్న కొన్ని మొబైల్ యాప్స్ విశేషాలు పాఠకుల కోసం.

DocsApp

డాక్స్ యాప్..

ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది వినియోగదారులు వాడే డాక్స్ యాప్ ఇప్పుడు సరికొత్త ఫీచర్‌తో ముందుకు వచ్చింది. డాక్స్‌లో ఇప్పుడు హిందీ భాషను ఉపయోగించుకోవచ్చు. దేశంలోనే అత్యధికంగా మాట్లాడే భాషగా హిందీ కావడంతో డాక్స్ యాప్ హిందీని ప్రవేశపెట్టింది. మెట్రో నగరాలు తప్పా.. మిగిలిన అన్ని మెజార్టీ నగరాల్లోని వినియోగదారులు ఎక్కువగా హిందీకి ప్రాధాన్యతనిస్తుండడం గమనార్హం. మాహానగరాల్లో మాదిరి ఇంగ్లిష్ వినియోగం ఎక్కువగా ఉండడకపోవడమే ఇందుకు కారణం. 2, 3 టైర్ సిటీల్లో 40 శాతం మంది వినియోగదారులు హిందీ యాప్‌నే వినియోగిస్తుండడం గమనార్హం.


బెటర్ బటర్..

betterbutter

దేశంలోనే అత్యంత వైవిధ్యభరితమైన మొబైల్ యాప్ బెటర్ బటర్. 50వేలకు పైగా వంటకాలను పరిచేస్తున్న ఈ యాప్ ద్వారా వినియోగదారులు ఇంటి వంటను ఎంజాయ్ చేస్తున్నారు. కొత్త కొత్త వంటకాలను గురించి తెలుసుకోవడంతో పాటు తమకు నచ్చిన వంటకాలను ఇతరులతో పంచుకునే అవకాశమూ కల్పిస్తున్నది బటర్ బెటర్. ఇప్పుడిది 16 దేశాల్లోని ప్రాంతీయ రుచులు , స్థానిక చెఫ్‌లతో పరిచయం చేయిస్తున్నది. రెసిపీలను ఇంగ్లిష్, హిందీ, తమిళం, మరాఠీ భాషల్లో అందిస్తున్నది.


క్రెడిహెల్త్..

దేశంలోనే ప్రముఖ హెల్త్ కంపెనీగా పేరొందిన క్రెడిహెల్త్ అవసరమైన వైద్య సహకారాన్ని అందిస్తుంది. 360కిపైగా ఆసుపత్రులు, 30 వేల మంది వైద్యులతో ఇప్పటి వరకు దేశంలోని 10 ప్రముఖ నగరాల్లో క్రెడి హెల్త్ లక్షా ఎనభైవేల మందికి పైగా సేవలందించింది. ఈ సేవల్ని గ్రామీణ ప్రాంతాలకు విస్తరించే క్రమంలో భాగంగా క్రెడిహెల్త్ యాప్‌ని స్థానిక భాషల్లో పరిచయం చేసింది. మొబైల్ యాప్‌లో అన్ని ప్రాంతీయ భాషల్లో సమాచారాన్ని అందుబాటులో ఉంచడంతో పాటు, ప్రాంతీయ భాషల్లోనే యాప్ వినియోగించుకునేలా సిద్ధం చేసింది.



రోపాసో టీవీ..

సామాజిక మాద్యమాల్లో వీడియో కంటెంట్‌కి మంచి ఆదరణ లభిస్తున్నది. అలాంటి ఒకానొక మొబైల్ యాప్ రోపాసో టీవీ. ఈ అప్లికేషన్ హోమ్ మీడియో, ఫొటోలతో వినియోగదారులను ఆకట్టుకుంటున్నది. ప్రస్తుతం రోపాసో తెలుగుతో పాటు ఇతర ప్రాంతీయ భాషల్లోనూ అందుబాటులో ఉండడం గమనార్హం. మెజార్టీ ఆండ్రాయిడ్, ఐవోఎస్ వినియోగదారులు ప్రాంతీయ భాషల్లోనే ఈ యాప్‌ని వినియోగిస్తున్నారు.



ఆమనగల్లు

ntnews.com ntrangareddy.com

24 గంటల విద్యుత్‌పై రైతుల హర్షాతిరేకాలు

- టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి

ఆమనగల్లు, నమస్తేతెలంగాణ: ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రజలు పల్లెల్లో హర్షాతిరేకాలు వెల్లిబుచ్చుతున్నారని, రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్షపార్టీలను ప్రజలు మందలించే దిక్కు ఉండదని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం ఆమనగల్లు పట్టణంలో టీఆర్ఎస్ యువజన సంఘాల నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ కొత్త ఏడాదిలో సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నాడని, సాగుకు 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తూ దేశ రాజకీయాల్లో సీఎం కేసీఆర్ మరో కొత్త చరిత్ర లిఖించినట్లు ఆయన చెప్పారు. సీఎం రైతులకు నిత్యం వెన్నుదన్నుగా నిలుస్తున్నట్లు తెలిపారు. రైతులకు పెట్టుబడి కింద ఎకరానికి రూ.4 వేలు రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. పల్లె ప్రజల వలసలకు అడ్డుకట్ట పడిందని, రాష్ట్రంలో కులవృత్తులకు చేయూతనిస్తూ సబ్బండ వర్ణాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలవుతుంటే ప్రతిపక్షపార్టీల నాయకులకు కంటగింపుగా ఉందన్నారు. ప్రతి పక్షపార్టీల నాయకుల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలేదన్నారు. కాంగ్రెస్, బీజేపీల నాయకులు ఎన్ని జిమ్మికులు చేసినా రాష్ట్రంలో గులాబీ జెండానే ఎగురుతుందన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ యువజన సంఘాల నాయకులు రూపం వెంకట్‌రెడ్డి, సుభాష్, గుమ్మకొండ రాజు, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు



రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎన్నికైన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హరీశ్‌రావు యువసేన నియోజకవర్గ అధ్యక్షుడు కేశని మహేశ్, మండల యువజన విభాగం సీనియర్ నాయకుడు చేగూరి మహేశ్, కూకుట్ల మహేశ్ తదితరులు ఉన్నారు.

- కడ్తాల్

7నుంచి జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీ

తలకొండపల్లి: మండల కేంద్రంలో తలకొండపల్లి క్రికెట్ టీం ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో ఈ నెల 7 నుంచి సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వాజిత్, శ్రీకాంత్, శ్రీశైలం, శ్రీను గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నీలో జిల్లాలోని క్రికెట్ క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. టోర్నీలో పాల్గొనే వారు మరిన్ని వివరాలకు 9912722467, 9603322874 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

విద్యుత్‌దాఘాతంతో ఆపరేటర్‌కు గాయాలు

తలకొండపల్లి: మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రం సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్‌కు ఆపరేటర్ మరమ్మతులు చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. తలకొండపల్లి సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న శంకర్ సబ్‌స్టేషన్‌కు సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ మొరాయించడంతో విద్యుత్ ఉన్న విషయాన్ని మరిచిపోయి మరమ్మతులు చేయబోయి ప్రమాదానికి గురయ్యాడు. గమనించిన స్థానికులు బాధితుడిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. సంఘటన స్థలాన్ని ఏడీ రవీందర్, ఏఈలు పరిశీలించారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

తలకొండపల్లి: మండలంలోని చౌదర్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గురువారం పూర్వ విద్యార్థి, నల్గొండ జిల్లా మర్రిగూడ ఎస్ఐ కొండల్‌రెడ్డి, ఎంపీటీసీ భగవాన్‌రెడ్డి బ్యాగులు, ప్యాడ్లు, పెన్నులు, నోటు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా భగవాన్‌రెడ్డి మాట్లాడుతూ.. కొండల్‌రెడ్డి తాను చదివిన పాఠశాలకు ఎదైన సహకారం అందించాలనే ఉద్దేశంతో 42 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 500 విలువ చేసే పాఠశాల సామగ్రిని అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం జగదీశ్వర్, బాలమైసయ్య, మల్లేశ్ పాల్గొన్నారు.



విద్యార్థులకు బ్యాగులు అందజేస్తున్న ఎస్ఐ కొండల్‌రెడ్డి

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆమనగల్లు, నమస్తే తెలంగాణ: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి కోరారు. గురువారం ఆమనగల్లు మండలంలోని ఆకుతోటపల్లిలో కామినేని కార్పొరేట్ దవాఖాన ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సేవలందించేదుకు కార్పొరేట్ దవాఖానలు ప్రస్తుతం గ్రామాలకు తరలివచ్చి శిబిరాలు ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. శిబిరంలో వివిధ నిష్ణాతులైన వైద్యులు పేదలకు సేవలు అందించడం అభినందనీయమన్నారు. శిబిరంలో చెవి, ముక్కు, గొంతు, ఎముకల సంబంధించిన వైద్య పరీక్షలు చేశారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. ఆకుతోటపల్లి, శెట్టిపల్లి, గౌరారం, ఆవురుపల్లి గ్రామాలకు చెందిన ప్రజలు శిబిరానికి తరలివచ్చారు. కార్యక్రమంలో వైద్యుడు విజయభాస్కర్‌రావు, జీహెచ్ఎం కిషన్ నాయక్, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ శేఖర్, గ్రామస్తులు తిరుపతయ్య, కోదయ్య, పర్వత్‌రెడ్డి, గోవింద్, యాదయ్య, సతీశ్‌రెడ్డి, బాల్‌రెడ్డి, షఫీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



రోగులను పరీక్షిస్తున్న వైద్యురాలు, చిత్రంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

కడ్తాల్: పాడి రైతులు తమ పశువులకు విధిగా గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని పశువైద్యుడు మల్లేశ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చరికొండ గ్రామంలో 300 పశువైద్య సిబ్బంది పశువులకు గాలికుంటు నివారణకు టీకాలు వేశారు. శుక్రవారం గోవిందాయిపల్లిలో పశువులకు టీకాలు వేయనున్నట్లు పశువైద్య సిబ్బంది చెప్పారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది అఫ్సర్, వాల్యా, శ్రీశైలం, బురాన్, భీక్యానాయక్, పాడి రైతులు పాల్గొన్నారు.



కడ్తాల్: చరికొండలో పశువులకు టీకాలు వేస్తున్న పశువైద్య సిబ్బంది

ఆమనగల్లు, నమస్తేతెలంగాణ: ఆమనగల్లు గ్రామపంచాయతీ పరిధిలోని జంగారెడ్డిపల్లి, ముర్ధుజపల్లి గ్రామాల్లో పశువైద్య సిబ్బంది పశువులకు గాలికుంటు నివారణకు టీకాలు వేశారు. జంగారెడ్డిపల్లిలో 364, ముర్ధజపల్లిలో 288 పశువులకు టీకాలు వేసినట్లు సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో మల్లీశ్వరి, పాలాక్షి, హరీశ్, రమేశ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లి: మండల పరిధిలోని చీపునుంతల, జంగారెడ్డిపల్లి గ్రామాల్లో డాక్టర్ అగ్నివేశ్ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేశారు. 374 ఆవులకు, 62 బర్రెలకు టీకాలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది నర్సింహా, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు. నేడు గట్టుఇప్పలపల్లి, ఖానాపూర్ గ్రామాల్లో టీకాలు వేయనున్నట్లు పశువైద్యుడు తెలిపారు.



తలకొండపల్లిలో పశువులకు టీకాలు వేస్తున్న డాక్టర్ అగ్నివేశ్



ఎమ్మెల్సీ కసిరెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి

ఎమ్మెల్సీ కసిరెడ్డికి శుభాకాంక్షలు

మాడ్గుల: మండలంలోని అప్పారెడ్డిపల్లి గ్రామాభివృద్ధికి సహకారం అందిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి మాజీ సర్పంచ్, టీఆర్ఎస్ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ఎమ్మెల్సీ గృహంలో విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో అప్పారెడ్డిపల్లి గ్రామస్తులు వారి గ్రామం నుంచి జయరాంతండా మీదుగా మాడ్గుల బీటీ రోడ్డు వరకు, అప్పారెడ్డిపల్లి నుంచి కొల్కులపల్లి వరకు బీటీ రోడ్లకు రూ.4.50 కోట్లు మంజూరు చేయించడంతో ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సుమారు రూ.70లక్షలతో 15 సీసీ రోడ్లకు నిధులను మంజూరు చేయడంపై ఎమ్మెల్సీకి, టీఆర్ఎస్ పార్టీకి ఎప్పుడూ రుణపడి ఉంటామని విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు రమేశ్‌గౌడ్, నాగయ్య, యాదయ్యగౌడ్, శ్రీనివాస్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్లాల ద్వారా ఇంటింటికీ తాగునీరు



కడ్తాల్ గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ వేణుగోపాల్

కడ్తాల్: రెండు, మూడు నెలల్లో నల్లాల ద్వారా ఇంటింటికీ తాగునీటిని అందిస్తామని కడ్తాల్ సర్పంచ్ తిరునగరి వేణుగోపాల్ అన్నారు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలను పలువురు నాయకులు, ప్రజలు సభకు తెలిపారు. పలు కాలనీల్లో మంచినీటి సమస్య, సీసీరోడ్ల నిర్మాణాలు తదితర విషయాలపై సభలో చర్చించారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథతో తాగునీటి సమస్య శాశ్వతంగా దూరంకానుందని తెలిపారు. అవసరమైన చోట సీసీ రోడ్లు నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, ఎంపీటీసీ లక్ష్మయ్య, నాయకులు భిక్షపతి, ఆంజనేయులు, యాదయ్య, బిక్కునాయక్, భూమయ్య, టిల్లు రమేశ్, రాజేశ్, చిన్నాగౌడ్, రవి పాల్గొన్నారు.

ఆరెకటిక సంఘం కడ్తాల్ నూతన కమిటీ

కడ్తాల్: పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో ఆరెకటిక సంఘం సీనియర్ నాయకుడు మోహన్‌లాల్ ఆధ్వర్యంలో గురువారం కడ్తాల్ పట్టణ ఆ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణాధ్యక్షుడిగా కాంటేకార్ తిరుమలేశ్వర్, ఉపాధ్యక్షులుగా కాంటేకార్ శ్రీను, కల్యాణ్‌కార్ వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి కాంటేకార్ శంతన్, ప్రచార కార్యదర్శి కమ్లీకార్ రజనీకాంత్, కార్యదర్శులుగా కాంటేకార్ హరిచరణ్, కమ్లీకార్ రాజు, కల్యాణ్‌కార్ రాంచందర్, కోశాధికారి కాంటేకార్ చంద్రశేఖర్‌లతోపాటు మరో 10 మందిని కార్యవర్గసభ్యులుగా ఎన్నుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో లక్ష్మణ్‌జీ, అశోక్, సజ్జన్‌లాల్, కాశీం, శ్రీకాంత్, శ్రీనివాస్‌రావు, నవీన్, భగీరథ్, మహేశ్, భానుకిరణ్ పాల్గొన్నారు.

ఆదివాసీల సమస్యలను పరిష్కరించాలి

- ఆదివాసీల యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణయ్య

కడ్తాల్: సమాజంలో ఆదివాసీలు, చెంచులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆదివాసీల యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లబోతుల కృష్ణయ్య అన్నారు. ఆదివాసీల సమస్యలను పరిష్కారించాలని కోరుతూ.. గురువారం ఆ సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ రవికుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. లంబాడీలను ఎస్టీ జాబిత నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లంబాడీలు ఎస్టీ జాబితాలో కలిసిన తర్వాత ఆదివాసీలు, చెంచులు అన్నిరంగాల్లో అట్టడుగు స్థాయికి వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏక్వాయిపల్లి సర్పంచ్ వెంకటయ్య, ఆదివాసీ మండలాధ్యక్షుడు నర్సింహా, సంఘం నాయకులు రాములు, మల్లేశ్, బొజ్జ, శివ, శ్రీశైలం, మహేశ్ తదితరులు ఉన్నారు.

వెంటాడిన మృత్యువు
ఇద్దరు దుర్మరణం


కారును ఢీకొట్టిన లారీ

★ బాలానగర్ మండలం పెద్దయ్యపల్లి వద్ద రోడ్డు ప్రమాదం
★ మృతులు షాబాద్ మండలం సంకెపల్లిగూడ, సర్దార్‌నగర్ వాసులు
★ స్వగ్రామాల్లో అలుముకున్న విషాదఛాయలు
★ దవాఖానలో మృతదేహాలను పరిశీలించిన ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య


ప్రమాదంలో మృతిచెందిన టీఆర్‌ఎస్ నాయకుడు మాధవరెడ్డి, పూర్ణచందర్‌రావు



పూర్ణచందర్‌రావు(ఫైల్) కాల్వ మాధవరెడ్డి(ఫైల్)

షాబాద్: పని నిమిత్తం జడ్చర్లకు కారులో వెళుతున్న ఇద్దరు స్నేహితులను మృత్యువు వెంటాడింది. కారు పంక్చరై బోల్తాపడటంతో ఎదురుగా వస్తున్న లారీ కారును ఢీకొనడంతో వీరిద్దరు దుర్మరణంపాలైన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ పరిసరాల్లో గురువారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. షాబాద్ మండలంసంకెపల్లిగూడ గ్రామానికి చెందిన కాల్వ మాధవరెడ్డి(56) మధ్యాహ్నం తన కారులో పని నిమిత్తం జడ్చర్లకు వెళ్తున్నాడు. అతడితోపాటు స్నేహితుడు సర్దార్‌నగర్ గ్రామానికి చెందిన మలిపెద్ది పూర్ణచందర్‌రావు(57)ను కారులో ఎక్కించుకుని బయలుదేరాడు. కారు బాలానగర్ మండలం పెద్దయిపల్లి సమీపంలోని ఎస్సీఎల్ పరిశ్రమ వద్ద కారుకు పంక్చర్ కావడంతో బోల్తాపడింది. ఎదురుగా వస్తున్న లారీ కారును ఢీకొనడంతో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసం కావడంతో అందులో ఉన్న మాధవరెడ్డి, పూర్ణచందర్‌రావు అక్కడికక్కడే మృతిచెందారు. మృతుల్లో మాధవరెడ్డికి భార్య సుమతమ్మ, ఇద్దరు ఆడపిల్లలు, ఒక కుమారుడున్నారు. ఆడపిల్లల పెళ్లిళ్లు చేశాడు. కుమారుడు అమెరికాలో ఉంటున్నాడు. మాధవరెడ్డి మండలంలో టీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడిగా పనిచేస్తుండేవాడు. పూర్ణచందర్‌రావుకు భార్య చంద్రకళ, ఇద్దరు కుమారులు, ఒక కూతురుంది. ముగ్గురు పిల్లల పెళ్లిళ్లు చేశాడు. సర్దార్‌నగర్‌లో కిరాణం దుకాణం నడుపుతూ జీవనం సాగించేవాడు. ప్రమాదంలో వారు మృతిచెందడంతో రెండు గ్రామాల్లోనూ రోదనలు, విషాదఛాయలు మిన్నంటాయి. మృతదేహాలను షాద్‌నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఇద్దరు మృతిచెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ పట్నం నరేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య వెంటనే గురువారం రాత్రి షాద్‌నగర్ ప్రభుత్వ దవాఖానకు చేరుకుని ప్రమాదం వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీరు మృతిచెందడం కుటుంబాలకు తీరని లోటన్నారు. మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకునేలా కృషి చేస్తామని తెలిపారు. వారితోపాటు పార్టీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, నర్సింగ్ రావు, సత్యం, ఆరీఫ్, దర్శన్, నర్సింహారెడ్డి ఉన్నారు.


వైద్యుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య

అక్రమ మద్యం పట్టివేత
ఒకరి అరెస్టు


ఎక్సైజ్ పోలీసుల అదుపులో అక్రమ మద్యం, నిందితుడు

షాద్‌నగర్, నమస్తే తెలంగాణ: ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మద్యాన్ని తరలిస్తున్న ఓ వ్యక్తిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అరెస్ట్ చేసిన సంఘటన గురువారం షాద్‌నగర్‌లో జరిగింది. ఎక్సైజ్ పోలీసుల కథనం ప్రకారం.. ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు షాద్‌నగర్ ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సులను తనిఖీ చేస్తుండగా అక్రమంగా తరలిస్తున్న 22 మద్యం సీసాలను(రూ.2లక్షల విలువైన) గుర్తించామన్నారు. మద్యాన్ని తరలిస్తున్న శివపటేల్ అనే వ్యక్తి అరెస్ట్ చేశామని తెలిపారు. శివ పటేల్ కొన్నాళ్లుగా అక్రమ మద్యం వ్యాపారం చేస్తూ హైదరాబాద్‌లోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, గోల్కొండ ప్రాంతాల్లో అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది శ్రీధర్, జియాఉద్దీన్, ప్రసన్నరెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

దొంగకు రిమాండ్
★ 4.5 తులాల బంగారం స్వాధీనం

షాద్‌నగర్, నమస్తే తెలంగాణ: ఇంటికి కన్నం వేసి చోరీకి పాల్పడిన దొంగను గురువారం షాద్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. షాద్‌నగర్ సీఐ రమేష్‌బాబు కథనం ప్రకారం.. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌కు చెందిన కొమ్మెర అంజయ్య సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. షాద్‌నగర్‌లోని భాగ్యనగర్ కాలనీలో ఓ ఇంట్లో దొంగతం జరుగగా.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో చోరీ చేసింది అంజయ్య అని తెలువడంతో.. అతడి నుంచి 4.5 తులాల బంగారం స్వాధీనం చేసుకున్నారు. అంజయ్యను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు. అంజయ్యపై గతంలో కూడా పలు పోలీస్‌స్టేషన్లలో కేసులు ఉన్నాయని తెలిపారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి
★ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి నర్సింహారావు


పశువుకు టీకాను వేస్తున్న అధికారి నర్సింహారావు

కొత్తూరు: పశువులకు సోకే సీజనల్ వ్యాధులపట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పశు వైద్య, సంవర్ధకశాఖ అధికారి కేవీఎల్ నర్సింహారావు అన్నారు. కొత్తూరు, నందిగామ మండలాల్లో నిర్వహిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని గురువారం నర్సింహారావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కొత్తూరు, నందిగామ మండలాల్లోని పెంజర్ల, అప్పారెడ్డిగూడ, చెర్ల అంతిరెడ్డిగూడ గ్రామాల్లో కొత్తూరు, మేకగూడ పశు వైద్యాధికారులు స్ఫూర్తి, స్రవంతి ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహారావు మాట్లాడుతూ..సంక్షేమ పథకాలను రైతులు ఉపయోగించుకోవాలని, పాడిపరిశ్రమతో మంచి లాభాలు ఉంటాయని తెలిపారు. మండలంలో కొనసాగుతున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాల రికార్డులను పరిశీలించారు. పశువైద్యాధికారులు మాట్లాడుతూ.. కొత్తూరు,నందిగామ మండలాల్లో మొత్తం 832 పశువులకు టీకాలను వేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిబ్బంది రవి, నరేందర్, కృష్ణ, శ్రీధర్, బాలరాజు, అన్నపూర్ణ, లింగం, జంగయ్య, నర్సింహ పాల్గొన్నారు.

'మాదాసి కుర్వలకు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి'



నిరాహార దీక్షలో పాల్గొన్న టీఆర్‌ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి నారాయణ

షాద్‌నగర్‌టౌన్: మాదాసి కుర్వలకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలను జారీ చేయాలని కోరుతూ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమీపంలో మాదాసి కుర్వ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష 30వ రోజుకు చేరింది. దీక్షకు టీఆర్‌ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మన్నె నారాయణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. పత్రాలను జారీ చేసేవరకు దీక్ష కొనసాగుతుందని ఆ సంఘం రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి సంతోష్ తెలిపారు.

'గ్రామాభివృద్ధికి కృషి'

కొత్తూరు: గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిపరిచేందుకు కృషి చేస్తున్నట్లు మల్లాపూరు సర్పంచ్ సుజాత అన్నారు. కొత్తూరు మండలం మల్లాపూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి చక్రధర్ ఆధ్వర్యంలో గురువారం గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ.. గ్రామంలో స్వచ్ఛ తెలంగాణను సాధించాలంటే ప్రతిఒక్కరూ ఇంటింటికి మరుగుదొడ్డి, ఇంకుడుగుంతలను నిర్మించుకోవాలని తెలిపారు. గ్రామంలో వైకుంఠధామాన్ని నిర్మించనున్నట్లు, ప్రస్తుతం గ్రామంలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ రాధాలక్ష్మణ్, వార్డు సభ్యులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

'స్కీం వర్కర్ల సమ్మెను విజయవంతం చేయాలి'

షాద్‌నగర్‌టౌన్: స్కీం వర్కర్లకు కనీస వేతనంగా రూ.18వేలను ఇవ్వాలని కోరుతూ ఈ నెల 17న దేశవ్యాప్తంగా నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలని మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం అధ్యక్షురాలు బుజ్జమ్మ పిలుపునిచ్చారు. గురువారం ఎంఈఓ శంకర్ రాథోడ్‌కు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించడం కోసం ఈ సమ్మెను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలన్నారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం సభ్యులు చిట్టమ్మ, వెంకటమ్మ, పెంటమ్మ పాల్గొన్నారు.

బల్దియా బడ్జెట్ సవరణ

రూ. 6083 కోట్లకు కుదింపు

విడిగా రోడ్లు, మూసీ, గృహనిర్మాణం పద్దు

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : వచ్చే 2018-19 ఆర్థిక సంవత్సరానికి రూపొందించిన జీహెచ్ఎంసీ బడ్జెట్‌ను సవరించనున్నారు. ఇందులో భాగంగా రోడ్ల అభివృద్ధి, మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్లతోపాటు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణ కేటాయింపులను బల్దియా బడ్జెట్ నుంచి తొలగించనున్నారు. దీంతో ప్రస్తుత ప్రతిపాదిత బడ్జెట్ రూ. 13150కోట్లనుంచి రూ. 6083కోట్లకు తగ్గుతుంది. వచ్చే స్థాయీసంఘం సమావేశంలో ఈ మేరకు సవరణ ప్రతిపాదనను ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. వచ్చే ఏడాది కోసం రూ. 13150కోట్లతో బల్దియా వార్షిక బడ్జెట్ అంచనాలు రూపొందించిన విషయం విదితమే. ఇందులో యథావిధిగా వివిధ పద్దులతోపాటు ప్రభుత్వం ఏర్పాటుచేసిన రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్, మూసీ రివర్‌ఫ్రెంట్ కార్పొరేషన్, డబుల్ బెడ్‌రూమ్ గృహ నిర్మాణ పథకం అంచనాలను కూడా ఇందులో కలిపారు. మూసీ, రోడ్ల అభివృద్ధికి రూ. 750కోట్లు, గృహనిర్మాణానికి రూ. 6317కోట్లు కలిపి రూ. 7067కోట్లు అదనంగా అంచనాలు రూపొందించారు.వాస్తవ బడ్జెట్ స్వరూపం రూ.6083కోట్లు కాగా, వీటిని కలపడంతో అది ఏకంగా రూ. 13150కోట్లకు పెరిగింది. ఇదివరకే స్థాయీసంఘం రూ. 13150కోట్ల బడ్జెట్ ముసాయిదాను ఆమోదించగా, సర్వసభ్య సమావేశంలో ఆమోదించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రోడ్ల అభివృద్ధి, మూసీ అభివృద్ధి, గృహనిర్మాణం తదితరవాటికి విడిగా బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని నిశ్చయించింది. ఈ క్రమంలోనే బల్దియా బడ్జెట్ నుంచి వాటిని మినహాయించాలని సూచించింది. దీంతో అధికారులు స్థాయీ సంఘం ఆమోదించిన రూ. 13150బడ్జెట్ అంచనాలను సవరిస్తూ రూ. 6083కోట్లతో అంచనాలు రూపొందించి వచ్చే స్థాయీసంఘంలో ప్రతిపాదిస్తున్నారు.



త్యాగరాయగానసభ: త్యాగరాయగానసభలో రాగరాగిణి సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవీ రమణకుమారి, ఎంవీ సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వీసీ ఆచార్య డాక్టర్ ఎన్.గోపీకి సాహితీ పురస్కారాన్ని ప్రముఖ సంపాదకులు పొత్తూరి వెంకటేశ్వరరావు గురువారం ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.

6న క్రైస్తవుల ఉచిత వివాహ పరిచయ వేదిక


హిమాయత్‌నగర్ : క్రైస్తవుల కోసం శనివారం సికింద్రాబాద్‌లోని వైఎంసీఏ ఎగ్జిబిషన్ హాల్‌లో ఉ..9 గంటల నుంచి ఉచిత వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు ఇండియన్ క్రిస్టియన్ మ్యాట్రిమొనీ సీఈవో అబ్రహం తెలిపారు. 7 వేల పై చిలుకు వధూవరుల ఫొటోలు, వివరాలు ఉన్నాయని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 8885479555 నెంబర్ సంప్రదించాలని కోరారు.

ఈసీఐఎల్‌ను సందర్శించిన ఎన్నికల అధికారి

చర్లపల్లి: ఈసీఐఎల్‌ను కేంద్ర ఎన్నికల అధికారి సునిల్ ఆరోరా సందర్శించారు. బుధవారం పరిశ్రమకు చెరుకున్న ఎన్నికల అధికారి సునిల్ అరోరా, రాష్ట్ర మాజీ కార్యదర్శి, సీఈఓ అనూప్ సింగ్ ఓటింగ్ మిషన్లను, గత సెప్టెంబర్‌లో గుజరాత్‌కు పంపించిన ఓటర్ వెరిఫైబల్ పేపర్ ఆడిట్ ట్రైల్(వీవీపీఏటీ) పనితీరును అడిగి తెలుసుకున్నారు. వెంట ఈసీఐఎల్ సీఎండీ దేబాశీష్‌దాసు, ఈసీఐఎల్ పర్సనల్ డైరెక్టర్ వీఎస్.బాబు, జనరల్ మేనేజర్ అనురాగ్ ఉన్నారు.

ఎయిర్‌పోర్టులో 353 గ్రాముల బంగారం పట్టివేత

శంషాబాద్, జనవరి 4: శంషాబాద్ ఎయిర్ పోర్టులో గురువారం రాత్రి కస్టమ్స్ అధికారులు ఓ వ్యక్తి నుంచి స్మగ్లింగ్ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. జెడ్డా నుంచి హైదరాబాద్‌కు సౌదీ ఎయిర్‌లైన్స్ విమానం ఎస్‌వి 744లో వచ్చిన వ్యక్తి తాను వేసుకున్న లో దుస్తుల్లో ప్రత్యేక పాకెట్ ఏర్పాటు చేసి 6 బంగారు కడ్డీలను తీసుకొచ్చినట్లు గుర్తించారు. రూ.10,69,590 లక్షల విలువ చేసే 353 గ్రాములు స్వాధీనం చేసుకున్నామన్నారు.



అయ్యప్పమాల వేసుకున్నందుకు..

-యూనిఫాం, షూతోనే రావాలని స్కూల్ యాజమాన్యం హుకుం

- పరీక్షల వేళ కండువా పైనా అభ్యంతరం..



రాంనగర్,జనవరి 4: విద్యార్థి అయ్యప్పస్వామి మాల వేసుకున్నందుకు చిక్కడపల్లి బాపూనగర్‌కు చెందిన ఓ స్కూల్ యాజమాన్యం పరీక్ష రాయనివ్వలేదు. దీంతో అయ్యప్ప స్వాముల ఒత్తిడితో ఎట్టకేలకు పరీక్ష రాయనిచ్చారు. చిక్కడపల్లిలోని బాపూనగర్‌కు చెందిన న్యాయవాది రాజేందర్, సరితల కుమారుడు దవలేష్ సెయింట్ ఆడమ్స్ హైస్కూల్‌లో 4వ తరగతి చదువుతున్నాడు. పది రోజుల కింద అయ్యప్పమాల వేసుకుని రాగా పాఠశాలలోకి అనుమతించలేదు. తల్లిదండ్రులు విజ్ఞప్తి చేసినా వినలేదు. ఖచ్చితంగా యూని ఫాం,షూ వేసి పంపాలని సూచించారు. దీంతో యూనిఫాం, షూ వేసుకొని స్కూల్ కు వెళ్లాడు. మంగళవారం నుంచి పరీక్షలు జరుగుతుండగా బుధవారం పైన వేసుకుని వస్తున్న కండువా కూడా తీసెయ్యాలని చెప్పారు. దీంతో గురువారం దవలేష్ చిన్నాన్న, ఆతని మిత్రుడు వెళ్లగా ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ అందుబాటులో లేరు. టీచర్లు ఉండడంతో వారితో మాట్లాడి పరీక్ష రాసేలా చేశారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం- ఎ/సి, ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

11.00, 2.15, 6.00, 9.15PM

మహాలక్ష్మి కాంప్లెక్స్- కొత్తపేట 11,15AM	గెలాక్సీ 70 ఎంఎం ఎ/సి- టోలిచౌకి 11.00AM
స్వప్న 35 ఎంఎం ఎ/సి- ఆబిడ్స్ 11,30 AM	రాఘవేంద్ర కాంప్లెక్స్- మల్కాజ్‌గిరి 11.15AM
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి- ఉప్పల్ 11.15 AM	

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30 AM

సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.50 AM

విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 5.30 PM

పరమేశ్వర్ 70 ఎంఎం ఎ/సి- షాద్‌నగర్	కృష్ణకళ 70 ఎంఎం ఎ/సి- జనగాం
తిరుమల 70 ఎంఎం ఎ/సి- నిర్మల్	శ్రీ కృష్ణ టాకీస్ 70 ఎంఎం ఎ/సి- సత్తుపల్లి
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి- మంచిర్యాల	శివశక్తి టాకీస్ 70 ఎంఎం ఎ/సి- తాండూర్
నర్తకి 70 ఎంఎం ఎ/సి- ఖమ్మం	

SRI VENKATESHWARA FILMS RELEASE

విజయవంతమైన 2వ వారం



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.30 PM, 9.45 PM

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15

శివపార్వతి 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30

జిపిఆర్-కూకట్‌పల్లి 4.20	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15
సినీ స్క్వేర్ - ఉప్పల్ 4.35, 10.30	సినీప్లానెట్ - కొంపల్లి 1.30
M CUBE - అత్తాపూర్ 1.30	సినీటౌన్ - మియాపూర్ 9.15
	ఉషాప్రసాద్ - నిజామాబాద్ 4.30

ఆరాధన - తార్నాక 11.00, 2.00, 6.00, 9.00	జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
నర్తకి 70ఎంఎం- అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీనివాస 70ఎంఎం- ఉప్పల్ 2.00, 6.00, 9.00PM	జ్యోతి - ఐడిఏ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
రుక్మిణి - పటాన్‌చెరువు 11.00, 2.00, 6.00, 9.00	విజేత - బోరబండ 11.00, 2.00, 6.00, 9.00	వెంకటసాయి - కీసర 11.00, 2.00, 6.00, 9.00
	శారద - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00

మరియు మీ అభిమాన థియేటర్లలలో.... ASIAN ENTERPRISES

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00	పివిఆర్ -పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM	సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM	సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM	రాధిక- కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM	పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM	టివోలి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM	సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM	M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM
ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM	బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM	విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM	తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM	బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM	జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM	మంత్రామాల్ -అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM	షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM			సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM	శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM
			మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45	ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10
				ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్

దేవి - జనగాం

రామకృష్ణ - షాద్‌నగర్

నటరాజ్ - నల్గొండ

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	శ్రీదేవి- చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00	స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీ ప్రేమ- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00	SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15	సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15	వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00	గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00	సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	సూపర్- బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15	వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00	కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15		విమల్- బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15		అంబ- మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల - సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
సాయి డీలక్స్ -నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
అపర్ణ- మాన్వి

రేపు హయత్‌నగర్ మండల సర్వసభ్య సమావేశం

హయత్‌నగర్: హయత్‌నగర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శనివారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు ఎంపీపీ గుండ్లపల్లి హరిత అధ్యక్షతన సమావేశ మందిరంలో నిర్వహించను న్నట్టు ఎంపీడీఓ దేవేందర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలి పారు. ఈ సమావేశంలో గత కార్యక్రమాల అభివృద్ధి పనుల తీరుపై సమీక్ష జరిపి భవిష్యత్ ప్రణాళికలు రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి ఎంపీ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి హాజ రయ్యే అవకాశం ఉందని తెలిపారు. సమావేశం ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని మండల అధికా రులు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు తప్పని సరిగా హాజరు కావాల్సిందిగా సూచించారు.

నవీన్‌రెడ్డికి ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసాపత్రం

ఆమనగల్లు, నమస్తేతెలంగాణ: ఆమనగల్లు ఎక్సైజ్ శాఖ సర్కిల్‌పరిధిలో విధులు నిర్వహి స్తున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ నవీన్ రెడ్డిని రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్, ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డైరె క్టర్ అకున్‌సబర్వాల్ గురువారం సాయంత్రం తన కార్యాల యంలో ఉత్తమ ఉద్యోగిగా గుర్తిస్తూ.. అభినందించినట్లు ఎక్సైజ్ సీఐ సుధాకర్ తెలిపారు.



నవీన్‌రెడ్డికి ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసాపత్రం అందజేస్తున్న రాష్ట్ర ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ అకున్‌సబర్వాల్

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సారా నిషే ధంలో నవీన్‌రెడ్డి ఆమనగల్లు ఎక్సైజ్ శాఖ పరిధిలో చురుకుగా వ్యవహరించారన్నారు. అంతేకాకుండా ఆయా మండలాల్లో సారా అరికట్టడంలో ఇంటలిజె న్స్‌గా వ్యవహరించినందుకు నవీన్‌రెడ్డిని ఉత్తమ ఉద్యో గిగా గుర్తిస్తూ.. డైరెక్టర్ అకున్‌సబర్వాల్ ప్రశంసా పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. నవీన్‌రెడ్డికి ప్రశంసాపత్రం రావడంపై ఆమనగల్లు ఎక్సైజ్ సీఐతో పాటుగా ఎస్ఐలు, తోటి ఉద్యోగులు నవీన్‌రెడ్డికి అభి నందనలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి స్వల్ప గాయాలు

మంచాల: లారీ, ఇనోవా వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తికి స్వల్ప గాయాలైన సంఘటన మంచాల పోలీసుస్టేషన్ పరిధిలోని ఆగాపల్లి సాగర్‌రహ దారిపై గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి మంచాల ఎస్ఐ కోటయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఆగాపల్లి గ్రామానికి చెందిన బాలయ్య తన ఇనోవా వాహనం (ఏపీ07బీడబ్ల్యూ7789)నెంబర్‌గల ఇనోవా వాహనం ఆగాపల్లి నుంచి ఇబ్రహీంపట్నంవైపు వెళ్తుండగా ఇబ్రహీం పట్నం నుంచి మాల్‌వైపు వెళ్తున్న లారీ ఆగాపల్లి క్రషర్ మిషన్ సమీపంలో ఎదు రెదురుగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ఇనోవాలో పయనిస్తున్న బాలయ్యకు స్వల్ప గాయాలు కావడంతో చికిత్స నిమితం ఇబ్రహీంపట్నం దవాఖానకు తర లించినట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



ధ్వంసమైన ఇనోవా వాహనం

తాటి, ఈత చెట్లు నరికిన వ్యక్తులపై క్రిమినల్ కేసు నమోదు



తిమ్మాయిగూడలో తాటి, ఈత చెట్లను నరికి తగలబెట్టిన దృశ్యం

హయత్‌నగర్: అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కుత్బుల్లాపూర్ గ్రామ పంచా యతీ పరిధిలోని తిమ్మాయిగూడ గ్రామం సర్వే నెం.57,62,63,65,69లోని వ్యవసాయ భూమిని చదును చేసేందుకు సుమారు 20 తాటి, ఈత చెట్లను నరి కారు. విషయం తెలుసుకున్న ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మల్లికార్జున్, సిబ్బంది బాల్‌రాజ్, శ్రీకాంత్‌తో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ మేరకు భూ యజమానులైన సురేశ్, మేకల జంగారెడ్డి, మాణిక్‌రెడ్డిలపై హయ త్‌నగర్ ఎక్సైజ్ సీఐ క్రిమినల్ కేసు నమోదు చేశారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా తమ సొంత భూమిలో తాటి, ఈత చెట్లు నరికితే వారిపై క్రిమి నల్ కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గ్రామసభల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలి



గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ యాదయ్య

మంచాల: గ్రామసభల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని సర్పంచ్ ఏర్పుల యాదయ్య అన్నారు. గురువారం మంచాల మండలం తాళ్లపల్లిగూడ, చీదేడు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో నెల కొన్న సమస్యలను సత్వరమే పరిష్కరిస్తున్నామని, ఎక్కడైనా సమస్యలుంటే వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు కేటాయింపజేసి గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సుగుణమ్మ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కుకుడాల అంజిరెడ్డి, వైస్‌ఎంపీపీ బాషయ్య, పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

తొమ్మిదో రోజుకు క్రీడలు

ఇబ్రహీంపట్నంరూరల్ : మండల కేంద్రంలో ఎంకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొన సాగుతున్న కబడ్డీ, వాలీబాల్ క్రీడలు తొమ్మిదో రోజుకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా క్రీడలను గురువారం సాయంత్రం ఫౌండేషన్ చైర్మన్ మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, కార్య దర్శి జెర్కోని రాజులు టాస్‌వేసి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

పారిశుధ్యంపై అవగాహన పెంచుకోవాలి - చైర్‌పర్సన్ ధనలక్ష్మి

పెద్దఅంబర్‌పేట: బహిరంగ మల మూత్ర విసర్జనల వల్ల కలిగే అనార్థా లపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకోవాలని నగర పంచాయతీ చైర్‌ప ర్సన్ ధనలక్ష్మి అన్నారు. గురువారం నగర పంచాయతీ పరిధిలో శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తడి, పొడి చెత్తను వేరు చేయుట, మొక్కలు నాటడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో కమిషనర్ జగన్, ప్రజాప్రతినిధులు కృష్ణారెడ్డి, ఎట్టమ్మ, అధికా రులు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

యాచారం : మండల పరిధిలోని నక్కర్తమేడిపల్లి గ్రామంలో గురువారం పశువులకు గాలికుంటు నివారణ టీకాలను పశుసంవర్థకశాఖ ఆధ్వర్యంలో పశువైద్యాధికారులు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశుసంవ ర్ధకశాఖ ఏడీఏ అనిల్‌కుమార్ హాజరై మాట్లాడారు. గాలికుంటు వ్యాధి నివారణ కోసం పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలన్నారు. ఈ వ్యాధి సోకిన పశువులు క్షీణించిపోనున్నట్లు తెలిపారు. సకాలంలో వ్యాధిని గుర్తించి పశువైద్యాధికారులను సంప్రదించి మందు వేయించాలని ఆయన కోరారు. సీజనల్ వ్యాధులతో పాడిరైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి విజయ్‌కుమార్‌రెడ్డి తదితరులున్నారు.



గాలికుంటు నివారణ టీకాలు వేస్తున్న పశువైద్యాధికారులు

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : అనుకున్న పనులు సమయానికి పూర్తి కాకపోవటం లేదా అనుకోని అడ్డంకులు రావటం వలన మానసికంగా చికా కుకు, కలతకు లోనవుతారు. మీ స్నేహితుల కారణంగా సమ స్య కొంత తగ్గుతుంది. మీ పిల్లల ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.

వృషభం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. మీ కుటుంబ సభ్యు ల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవు తుంది. నీరు, ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. ఇతరుల విషయాలలో జోక్యం చేసుకుని అవమానం పాలవకండి.

మిథునం మీ మనసు, ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనాలోచిత నిర్ణయాల కారణంగా ఆత్మీయులతో వివా దాలు ఏర్పడటం కానీ, వారి కోపానికి గురవటం కానీ జర గవచ్చు. ఉద్యోగం, పని విషయంలో నిర్లక్ష్యం చేయకండి. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం.

కర్కాటకం : ఇతరులతో వ్యవహరించేటప్పుడు జాగ్రత్తగా ఉం డటం మంచిది. మీ మాటతీరు కానీ, వ్యవహార శైలికానీ ఎదుటి వారిని ఇబ్బంది పెట్టే అవకాశముంది. వివాదాల్లో తలదూర్చ కండి, దాని కారణంగా మీ ఆత్మీయులు దూరమయ్యే అవకాశ ముంటుంది. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది.

సింహం : మీ స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. శారీర కంగా, మానసికంగా ఉల్లాసంగా ఉంటారు. మీ జీవితభాగ స్వామి మీకు అనుకోని బహుమతి అందించే అవకాశమున్నది. ఉద్యోగ విషయంలో సామాన్యదినం. ఎక్కువసేపు ఇంటిలో ఉండాలని, కుటుంబ సభ్యులతో గడపాలని కోరుకుంటారు.

కన్య : ఈ రోజు ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. ఖర్చులు పెరిగే అవకాశముంటుంది. మీ కుటుంబ సభ్యుల కొరకు లేదా విలువైన వస్తువులు కొనుగోలు చేయటం కొరకు ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తా రు. మాట విషయంలో జాగ్రత్త అవసరం. మీ మాట కారణంగా ఇబ్బందులు వచ్చే అవకాశముంటుంది.

తుల : ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. అనుకోని విధంగా డబ్బురావటం కానీ, లేదా మిత్రులు, బంధువుల ద్వారా ఆర్థిక సహాయం అందటం కానీ జరుగుతుంది. మీరు తలపెట్టిన పనులు సులువుగా పూర్తి చేయగలుగుతారు. ఉద్యోగంలో కానీ వ్యాపారంలో కానీ అనుకోని శుభపరిణామాలుంటాయి.

వృశ్చికం : మీ వ్యాపార లేదా ఉద్యోగ సంబంధ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. అలాగే విదేశీయానం గురించి కానీ, ఉద్యో గంలో మార్పు గురించి కానీ మీరు చేస్తున్న ప్రయత్నాలు ఫలి స్తా యి. స్థిరాస్తి సంబంధ వ్యవహారాలకు, పై అధికారులను కల వటానికి అనుకూల దినం. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది.

ధనుస్సు : దూరప్రదేశం నుంచి వచ్చిన మిత్రులను కానీ, చిన్ననాటి మిత్రులను కానీ కలుసుకుంటారు. అలాగే విదేశీ యానానికి సంబంధించి ఒక ముఖ్యసమాచారాన్ని అందు కుంటారు. పని ఒత్తిడి కారణంగా అలసటకు గరవుతారు. అనుకోని ఖర్చులు అవుతాయి. ఆధ్యాత్మిక క్షేత్రదర్శనం చేసు కుంటారు.

మకరం : చేపట్టిన పనుల్లో అనుకోని ఆటంకాలు ఎదురవుతాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. మానసికంగా ఒత్తిడికి లోనవు తారు. మాట విషయంలో జాగ్రత్త అవసరం. అపార్థాల కారణం గా బంధువులతో వివాదాలు ఏర్పడతాయి. ప్రయాణంలో జాగ్రత్త అవసరం. మీ పిల్లల గురించి శుభవార్త వింటారు..

కుంభం : ఈ రోజు మీ వృత్తికి సంబంధించిన ఒప్పందాలు పూర్తి చేస్తారు. కొత్త ప్రాజెక్టులు కాంటాక్టులు పూర్తి చేస్తారు. మీ వ్యాపా ర భాగస్వామితో వ్యవహారం చేసేటప్పుడు జాగ్రత్త అవసరం. అనవసర అపోహలకు తావివ్వకండి. మీ జీవిత భాగస్వామి ఆరో గ్య విషయంలో అనుకూల ఫలితాలు ఏర్పడతాయి.

మీనం : ఈ రోజు మీరు చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. ఆవేశానికి, అత్యుత్సాహానికి పోకుండా పనులు పూర్తి చేయండి. మీ పై అధికారులతో వ్యవహరించేటప్పుడు జాగ్రత్త అవసరం. మీ ఆరోగ్యం మెరుగుపడుతుంది. బ్యాంకు లేదా వ్యక్తుల నుంచి రావలసిన ఆర్థిక సహాయం అందుతుంది.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

ఉదా: A = {1, 2, 3, 4}, n = 3

A ఉపసమితుల సంఖ్య ={Ø, {1}, {2}, {3}, {1, 2}, {2, 3}, {1, 3}, {1, 2, 3}}

A శూన్యేతర ఉపసమితుల సంఖ్య = $2^n-1 = 2^3-1 = 7$

A క్రమోప సమితుల సంఖ్య = $2^n-1 = 2^3-1= 7$

A శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య = $2^n-2 = 2^3-2 = 6$

8. ఘాత సమితి

A అనే సమితి ఉపసమితులు మూలకాలుగా కలిగిన సమితిని A ఘాత సమితి అంటారు. దీనిని P(A)తో సూచిస్తారు.

ఉదా:

A = {1, 2}

ఉపసమితుల సంఖ్య ={Ø , {1}, {2},{1, 2}}

P(A) = {Ø, {1}, {2}, {1, 2},

గమనిక: n(A) = x అయితే $[n(P(A))] = 2^x$

ఉదా:

n(A) = 2 అయితే $[n(P(A))] = 2^2 = 4$

ఉపసమితుల సంఖ్య అన్నా, ఘాత సమితుల సంఖ్య అన్నా ఒకటే.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

తుల్యసమితులు అన్ని సమ సమితులేనా?

సమితులు-సంబంధాలు

- సమితులు అనే భావనను అభివృద్ధిపరిచిన జర్మన్ శాస్త్రవేత్త 'జార్జ్ కాంటర్'.
- జార్జ్‌కాంటర్‌ను 'సమితి శాస్త్ర పితామహుడు' అంటారు.

సమితి

సునిర్వచిత వస్తువుల సముదాయాన్ని సమితి అంటారు. ఇక్కడ వస్తువులు అంటే అంకెలు, అక్షరాలు, వ్యక్తులు కావచ్చు.

- సమితిలోని వస్తువులను 'కామా'లతో వేరుపరుస్తూ { } అనే కుండలీకరణం మధ్యలో ఉంచాలి.
- సమితులను సూచించడానికి సాధారణంగా A, B, C మొదలైన గుర్తులను ఉపయోగించాలి.

గమనిక: ఒక సమితిలో ఒక వస్తువు ఒకటి కంటే ఎక్కువ సార్లు పునరావృతమైతే అట్టి వస్తువులను ఒకేసారి గుణించాలి.

ఉదా:

A= {2, 4, 6, 8}

K= {a, e, i, o, u}

R= {O.Uలో పనిచేసే గణితశాస్త్ర అధ్యాపకులు}

1. **కింది వాటిలో ఏది సమితి?**

ఎ. ఒక తరగతిగదిలోని తెలివైన విద్యార్థులు

బి. కొన్ని వాస్తవ సంఖ్యలు

సి. ఇండియాలోని అందమైన యువకులు

డి. తెలంగాణ గుండా ప్రవహిస్తున్న నదులు

సమాధానం: డి

సమితులలో రకాలు (రూపాన్ని బట్టి)

1. **జాబితా రూపం/రోస్టర్ రూపం**

- సమితులలోని మూలకాలను ',' లతో వేరుపరుస్తూ { , } అనే కుండలీకరణం మధ్యలో ఉంచుతారు.

ఉదా:

ఆంగ్ల భాషలోని అచ్చుల సమితిని జాబితా రూపంలో కింది విధంగా రాయవచ్చు.

A= {a, e, i, o, u} – జాబితా రూపం/ రోస్టర్ రూపం

N = {1, 2, 3, 4, ...} – జాబితా రూపం

2. **లాక్షణిక రూపం/ నిర్మాణ రూపం**

- సమితిలోని మూలకాల మధ్యగల సామాన్య ధర్మం ఆధారంగా రాయడం జరుగుతుంది.

ఉదా:

A= {a, e, i, o, u} – జాబితా రూపం

A= {x/x అనేది ఆంగ్ల భాషలోని అచ్చు} – లాక్షణికరూపం

N = {1, 2, 3, 4, ...}

N= {x/xఅనేది ఒక సహజ సంఖ్య}

సంకేతాలు:

- ε అనే గుర్తును 'చెందును' (belongs to) అనే అర్థాన్ని సూచించుటకు వాడుతారు.
- ∉ అనే గుర్తును 'చెందదు' అనే అర్థాన్ని సూచించడానికి వాడుతారు.

ఉదా: X ={1,2,3,4,5}

3 అనే మూలకం X అనే సమితిలో ఉంది. దీనిని గుర్తుపరంగా 3εX గా రాస్తాం.

3 అనే మూలకం X అనే సమితిలో లేదు. కాబట్టి దీనిని గుర్తు పరంగా 6∉X గా రాస్తాం.

సమితులలో రకాలు – (మూలకాలను బట్టి)

1. **పరిమిత సమితి**

- ఒక సమితిలోని మూలకాల సంఖ్య పరిమితమైతే దానిని పరిమిత సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది పరిమిత సమితి?

ఎ. A= $\{x/x\varepsilon Z, x^2 < 30\}$



బి. K= $\{x/x\varepsilon R, x^2 =1\}$

సి. R= {x/xεN, x+1=2}

డి. పైవన్నీ

సమాధానం: డి

2. **అపరిమిత సమితి**

- ఒక సమితిలోని మూలకాల సంఖ్య అపరిమితమైతే ఆ సమితిని అపరిమిత సమితి అంటారు.

ఉదా:

N ={1,2,3,4, ...}

Z = {.......-3, -2, -1, 0, 1, 2, 3, ...}

W = {0, 1, 2, 3, ...}

3. **శూన్య సమితి**

- మూలకాలు లేని సమితిని శూన్య సమితి అంటారు. దీనిని Ø, { } లతో సూచిస్తారు.

ఉదా:

1. **కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?**

ఎ. {Ø} బి. {0} సి. Ø డి. పైవన్నీ

2. **కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?**

ఎ. A = {పదవ తరగతి ఫెయిలై ఇంటర్ చదివే విద్యార్థులు}

బి. K = {బాలికల కళాశాలలో చదివే బాలురుల సముదాయం}

సి. R= {x/x εN, x+2=2}

డి. పైవన్నీ

సమాధానాలు: 1-డి, 2-డి

కొన్ని ప్రత్యేక సమితులు

1. **ఏక మూలక సమితి**

- ఒక సమితిలో ఒకే ఒక మూలకం ఉన్న అట్టి సమితిని ఏక మూలక సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది ఏక మూలక సమితి.

ఎ. A = {భారతదేశ మహిళా రాష్ట్రపతుల సముదాయం} లేదా {ప్రతిభాపాటిల్}

బి. K = {సరి ప్రధాన సంఖ్యల సముదాయం} లేదా {0}

సి. R= $\{x/x \varepsilon N, x^2=4\}$

డి. పైవన్నీ

సమాధానం:డి

2. **విశ్వసమితి**

- ఒక ప్రత్యేక సందర్భంలో మూలకాలన్నింటిని కలిగిన సమితిని విశ్వసమితి అంటారు. దీనిని Ω లేదా μ లతో సూచిస్తారు.

ఉదా: μ= {10లోపు ప్రధాన సంఖ్యలను కలిగిన సమితి}

A = {2} = {సరిప్రధాన సంఖ్యల సమితి}

3. **సమ సమితులు**

- A సమితిలోని మూలకాలన్నీ B సమితిలో ఉంటూ, B సమితిలోని మూలకాలన్నీ A సమితిలో ఉంటే A, Bలను సమ సమితులు అంటారు.

A, Bలు సమ సమితులైతే A=B అని రాస్తారు.

ఉదా-1:

A= {x/x అనేది follow అనే మాటలోని అక్షరం}

B= {x/x అనేది wolf అనే మాటలోని అక్షరం}

C= {f,o,w,l} లలో సమసమితులు [c]

వివరణ

- జాబితారూపం A = {f, o, l, w}
- జాబితారూపం B = {w, o, l, f}
- జాబితారూపం C = {f,o,w,l}

A = B = C లు సమ సమితులు అవుతాయి.

ఉదా-2:

E = {a, e, i, o, u}

F = {ఆంగ్లభాషలోని అచ్చులు}

వివరణ

E = {a, e, i, o, u}, F = {a, e, i, o, u}

E=F లు సమ సమితులు.

సమితుల కార్డినల్ సంఖ్య

- ఒక సమితిలోని మూలకాల సంఖ్యను ఆ సమితి కార్డినల్ సంఖ్య అంటారు.
- A సమితిలోని మూలకాల సంఖ్యను n(A)తో సూచిస్తారు.

ఉదా: A = {1, 2, 3, 4} అయితే n(A) =4

1. **K = {1, 2, 2, 3, 3, 4} అయితే n(A) =?**

సమాధానం: K = {1, 2, 3, 4} = n(A) =4

2. R= {x/x ε mathematics} అయితే n(A) =8

ప్రశ్నలు

1. n(Ø) =

ఎ. 0 బి. 1 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: ఎ

2. V= {X/X εQ, 0<X<2} అయితే n(V) =?

సమాధానం: n(V) = ∞

Reason: రెండు అకరణీయ సంఖ్యల మధ్య అనంతమైన అకరణీయ సంఖ్యలు ఉంటాయి.

ప్రశ్నలు

1. B = {X/X εN, X+4 = 2} అయితే n(B) =

ఎ. 1 బి. 0 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: బి

వివరణ

x+4 = 4 N = {1, 2, 3, ...}

0+4 = 4 but 0∉N

n(B) = 0

2. C = {X/X εW, X+4 = 4} అయితే n(C) =

ఎ. 1 బి. 0 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: ఎ

వివరణ

x+4 = 4

0+4 = 4 so that 0εN

w = {0, 1, 2, 3 ....}

n(c) = 1

3. F = {X/X εIR, X2 = 1} అయితే n(F) =

ఎ. 1 బి. 2 సి. 0 డి. ∞

సమాధానం: బి

వివరణ

F = {x/x εIR, x2 = 1} – లాక్షణిక రూపం

1εIR , 12 = 1 ; -1εIR, (-1)2 = 1

F = {1, -1}

n(F) = 2

4. **తుల్య సమితులు**

- A, B అనే రెండు పరిమిత సమితులలో మూలకాల సంఖ్య సమానమైతే వాటిని తుల్య సమితులు అంటారు.

బీవీ రమణ
డైరెక్టర్
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
తాండూరు, వికారాబాద్
9441022571



- అంటే A, B ల మధ్య అన్వేక సాదృశ్యం ఉండాలి.
- A, B లు తుల్య సమితులైతే గుర్తు పరంగా A<———>B లేదా (A~B) తో సూచిస్తారు.

ఉదా: A = {1, 2, 3, 4}, B = {a,b,c,d} అయితే n(A)=4, n(B) = 4

- n(A)= n(B)
- కావున A, Bలు తుల్య సమితులు.

A<———>B

గమనిక:

- సమ సమితులన్నీ తుల్య సమితులు. కానీ తుల్యసమితులు సమ సమితులు కానవసరం లేదు.

5. **ఉప సమితి**

- B సమితిలో ఉన్న ప్రతి మూలకం A సమితిలో ఉంటే B అనేది Aకు ఉపసమితి అవుతుంది.
- దీనిని గుర్తు పరంగా B⊂A

ఉదా:

1. A = {1, 2, 3, 4,5, 6}, B = {2, 4, 6}

B⊂A అవుతుంది.

2. B = {2, 4, 6}, B = {2, 4, 6}

B⊂A

గమనిక:

1. ప్రతి సమితి దానికదే ఉప సమితి.

A⊂A (పరావర్తన ధర్మం)

2. శూన్య సమితి ప్రతి సమితికి ఉపసమితి.

6. **క్రమోప సమితి**

- B⊂A, B≠A అయితే Bను Aకు క్రమోప సమితి అంటారు.

ఉదా:

A = {1, 2, 3, 4,5, 6}, B = {1, 3, 5}

B⊂A, B≠A

7. **ఉన్నత సమితి**

- B సమితి Aకు క్రమోపసమితి అయితే A సమితిని Bకి ఉన్నత సమితి అంటారు. దీనిని గుర్తుపరంగా A⊃B అని రాస్తారు.

ఉదా:

1. A = {1, 2, 3, 4}, B = {1, 2, 3}

B⊃A, B≠A

B, Aకు క్రమోప సమితి.

A, Bకు ఉన్నత సమితి. A⊃B

2. A = {1, 2, 3, 4}, B = {1, 2, 3, 4}

B⊂A, B=A

B, Aకు క్రమోప సమితి కాదు, ఉన్నత సమితి కాదు.

గమనిక:

1. A⊂B, B⊂A అయితే A=B అవుతుంది. దీనినే ప్రతి సౌష్టవ ధర్మం అంటారు.
2. A⊂B, B⊂C అయితే A⊂C అవుతుంది. దీనిని సంక్రమణ ధర్మం అంటారు.
3. A సమితిలోని మూలకాల సంఖ్య n అయితే.

i. ఉపసమితుల సంఖ్య $=2^n$

ii. శూన్యేతర ఉపసమితుల సంఖ్య $= 2^n-1$

iii. క్రమోప సమితుల సంఖ్య $= 2^n-1$

iv. శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య $= 2^n-2$

చెట్టు పన్నుకు చెల్లు



- చెట్టు పన్ను రద్దుకు ప్రభుత్వం నిర్ణయం
- జిల్లాలో లబ్ధి పొందనున్న 10వేల మంది కార్మికులు
- సరూర్‌నగర్ డివిజన్‌లో ఏటా రూ.74లక్షల పన్ను చెల్లింపు

కల్లుగీత కార్మికులు చెల్లించే చెట్టు పన్నును రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో జిల్లాలో గీత కార్మికులు అధికంగా ఉన్న తూర్పు డివిజన్ పరిధిలో సుమారు 10వేల మంది లబ్ధి పొందనున్నారు. ఈ డివిజన్‌లోని 15 మండలాల్లో గల 1.66లక్షల తాటి, ఈత చెట్లకుగాను గీత కార్మికులు ప్రతియేటా ప్రభుత్వానికి రూ.74లక్షల పన్ను చెల్లిస్తున్నారు. పన్ను రద్దు నిర్ణయంతో గీత కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

– ఇబ్రహీంపట్నం, నమస్తేతెలంగాణ

జిల్లాలోని సరూర్‌నగర్ (తూర్పు) డివిజన్‌లో గీత కార్మికులు అధికంగా ఉన్నారు. ఈ డివిజన్ పరిధిలోని 15 మండలాల్లో 1.66 లక్షల తాటి, ఈతచెట్లు ఉన్నాయి. హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, ఆమనగల్లు, మహేశ్వరం, కందుకూరు, మాడ్గుల తదితర మండలాల్లో సుమారు 10వేల మంది కల్లు గీత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. వారంతా గ్రామాల్లో కల్లు గీసి నగరంలో విక్రయిస్తున్నారు. కాగా, వారికి చెట్టు పన్ను భారమవుతుందని గ్రహించిన ప్రభుత్వం పన్నును పూర్తిగా రద్దుచేయాలని నిర్ణయించింది. సంబంధించిన జీఓను త్వరలోనే జారీ చేయనుంది.

ఏటా రూ.74లక్షలు పన్ను చెల్లింపు

జిల్లాలోని తూర్పు డివిజన్ పరిధిలో 158 సొసైటీలు, 182 వ్యక్తిగత లైసెన్స్‌లు ఉండగా, వాటి పరిధిలో 10వేల మంది గీతకార్మికులు ఉన్నారు. వారు డివిజన్ పరిధిలో ఉన్న 1.66 లక్షల తాటి, ఈతచెట్లను గీసినందుకుగాను చెట్టు పన్ను రూపంలో ప్రభుత్వానికి ప్రతియేటా రూ.74.53 లక్షలు చెల్లిస్తున్నారు. చెట్టు పన్ను రద్దుతో గీత కార్మికులు ఈ మేరకు లబ్ధి పొందనుండగా, ప్రభుత్వానికి ఆదాయం తగ్గనుంది. అదేవిధంగా, శంషాబాద్ డివిజన్ పరిధిలోని గీతకార్మికులందరికీ ఊరట లభించనుంది.



క్లైంబింగ్ మిషన్ల పంపిణీకి ఏర్పాట్లు..

గీతకార్మికులు తాటిచెట్లు ఎక్కుతున్న సమయంలో ప్రమాదవశాత్తు జారిపడి ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ క్రమంలో చెట్లు సులువుగా ఎక్కేందుకు, ప్రమాదం జరుగకుండా క్లైంబింగ్ మిషన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని పలు గ్రామాల్లో క్లైంబింగ్ మిషన్ల ద్వారా చెట్లు ఎక్కేందుకు గీత కార్మికులకు శిక్షణ కూడా ఇచ్చారు. త్వరలోనే తూర్పు డివిజన్ పరిధిలోని నాలుగైదు గ్రామాలను పైలట్ ప్రాజెక్టు కింద తీసుకుని క్లైంబింగ్ మిషన్ల ద్వారా కల్లు గీతను నిర్వహించాలని, అనంతరం మిగతా గ్రామాలకు కూడా ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తున్నది. ఇందుకోసం ఎక్సైజ్ అధికారులు గీత వృత్తిపై ఆధారపడిన కార్మికులను గుర్తించే పనిలో ఉన్నారు.

గీత కార్మికులకు ఊరట



తాటి, ఈతచెట్లకు సంబంధించి చెట్టు పన్నును రద్దు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించిన జీఓను కూడా విడుదల చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. పన్ను రద్దుతో గీత కార్మికులకు ఎంతో ఊరట కలుగనుంది. సరూర్‌నగర్ డివిజన్ పరిధిలో గీత కార్మికులు అత్యధికంగా తాటి, ఈతచెట్లపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. చెట్టుపన్ను రద్దుతో వారందరికీ ప్రయోజనం కలుగుతుంది.

– రఘురాం, ఎక్సైజ్ సూపరింటెండెంట్, సరూర్‌నగర్ డివిజన్

పన్ను రద్దు సంతోషకరం



గ్రామీణ ప్రాంతాల్లో కల్లు గీసుకుని జీవనం సాగిస్తున్న గీత కార్మికులు ప్రతి సంవత్సరం చెల్లించే చెట్టు పన్నును రద్దుచేయడం సంతోషకరం. కల్లుగీత కార్మికుల గురించి గతంలో ఏ ప్రభుత్వమూ పట్టించుకోలేదు. చెట్టుపన్ను రద్దు చేయడంతోపాటు చెట్లు ఎక్కేందుకు క్లైంబింగ్ మిషన్లను అందజేయాలని నిర్ణయం తీసుకోవడం హర్షణీయం.

– లింగం, గీతకార్మికుడు, జాపాల, మంచాల మండలం

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి



కోలాటాన్ని తిలకిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి

కడ్తాల్ : ప్రపంచంలో భారతదేశం చాలా గొప్పదని, మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని రాష్ట్ర బ్రాహ్మణ పరిషత్ చైర్మన్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి అన్నారు. మండలంలోని అన్మాస్‌పల్లి గ్రామంలో గల వేంకటేశ్వరస్వామి దేవాలయంలో వారం రోజులుగా జరుగుతున్న 'అఖండ సర్వదేవత నామ భజన సంకీర్తనా యజ్ఞ సప్తాహమ్' కార్యక్రమంలో గురువారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన దేశంలోని సంప్రదాయాలు, అనుబంధాలు చాలా గొప్పవన్నారు. మహిళలను దేవతామూర్తులుగా కొలిచిన ఏకైక దేశం భారతదేశమని చెప్పారు. దేశంలోని మహిళల వల్లే నేటికీ మన సంప్రదాయాలు, పద్ధతులు కొనసాగుతున్నాయన్నారు. భజనలు, సంకీర్తనలు మన పూర్వీకుల నుంచి వారసత్వంగా వస్తున్నాయని తెలిపారు. సంకీర్తన సాధనతో ఆధ్యాత్మికంగా ఏకాగ్రత కలిగి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. పాశ్చాత్య పోకడలకు అలవాటు కావద్దని, మన సంస్కృతిని కాపాడుకునేందుకు కృషి చేయాలని, తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని సూచించారు. మారిన జీవనశైలిలో టీవీలు, సినిమాలు చూడడం ఎక్కువైందన్నారు. అలా కాకుండా సాయంత్రం వేళల్లో ప్రతిఒక్కరూ దైవనామ సంకీర్తనలో పాల్గొనాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఆయన సూచించారు. ఇప్పటివరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన భక్తులు కీర్తనలు, భజనలు చేశారని, శుక్రవారంతో అఖండ సంకీర్తన కార్యక్రమాలు ముగుస్తాయని భక్తి భజన సంకీర్తన ప్రచార పరిషత్ రాష్ట్ర అధ్యక్షురాలు సుధారాణి తెలిపారు. కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ విజితారెడ్డి, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ వ్యవస్థాపకురాలు లీలాలక్ష్మారెడ్డి, భక్తిభజన సంకీర్తన ప్రచార పరిషత్ వ్యవస్థాపక కార్యదర్శి శివప్రసాద్, ఎంపీటీసీలు వెంకటేష్, లక్ష్మయ్య, కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి సతీమణి లక్ష్మమ్మ, పారిశ్రామికవేత్తలు లక్ష్మారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీనర్సింహారెడ్డి, భీక్యానాయక్, కృష్ణారెడ్డి, శంకర్, సుధీర్‌రెడ్డి, పాపిరెడ్డి, కేశవులుయాదవ్, నర్సింహగౌడ్, అశోక్, జంగారెడ్డి, రాజాగౌడ్, యాదయ్య, కృష్ణయ్య, పర్వతాలు, అనిల్‌యాదవ్, బాలయ్య, మల్లయ్య, జగన్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, శంకరయ్య, రామస్వామి పాల్గొన్నారు.



హాజరైన ప్రజలు, భక్తులు

అభివృద్ధికి ఆకర్షితులయ్యే టీఆర్‌ఎస్‌లో చేరికలు

– ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

మాడ్గుల : ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు టీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి, నాగిళ్ల గ్రామాలకు చెందిన కాంగ్రెస్, టీడీపీ కార్యకర్తలు సుమారు వంద మంది హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ నివాసంలో టీఆర్‌ఎస్ యువజన నాయకులు రమేశ్‌గౌడ్, నాగయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో బ్రాహ్మణపల్లి మాజీ ఉప సర్పంచ్ లక్ష్మయ్యగౌడ్, నాయకులు నర్సింహ, కొమురయ్య తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు యాదయ్యగౌడ్, వెంకటయ్యగౌడ్, వెంకులు, రమేశ్, మహేశ్, జంగయ్య, బుచ్చయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్, టీడీపీ కార్యకర్తలకు టీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

మాది చేతల ప్రభుత్వం

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- టీఆర్‌ఎస్‌లో కాంగ్రెస్ కార్యకర్తల చేరిక

ఆదిబట్ల : మాది పనిచేసే ప్రభుత్వమని, అభివృద్ధి ఎలా చేస్తున్నామో ప్రజలు గుర్తిస్తున్నారని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ సర్పంచ్ కందికంటి ప్రభాకర్, టీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గొరిగ కృష్ణ ఆధ్వర్యలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నివాసంలో ఆయన సమక్షంలో గురువారం టీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే టీఆర్‌ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది చేతల ప్రభుత్వమని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలతోపాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. గతంలో రైతులు కరెంటు కష్టాలను ఎదుర్కొన్నారని, వారి ఇబ్బందులను గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయానికి 24గంటల విద్యుత్‌ను అందించి దేశానికే ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదని, అభివృద్ధిని చూసి ఇతర పార్టీలవారు టీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. టీఆర్‌ఎస్‌లో చేరిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని, కష్టపడి పనిచేసే కార్యకర్తలకు మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు. పోచారం గ్రామంలో కుర్మ సంఘం భవన నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేస్తామని చెప్పారు. టీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో దాయి జంగయ్య, దాయి కిష్టయ్య, మైలారం పెద్దయ్య, తుమ్మటి బాలయ్య, నర్సింహ, లక్ష్మయ్య, జంగయ్య, పకీరాతోపాటు మరో 40మంది ఉన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వై.నిరంజన్‌రెడ్డి, పోచారం గ్రామ నాయకులు బాలయ్య, నర్సింహ్మా, పెద్దయ్య, లచ్చయ్య, కిష్టయ్య, మల్లయ్య, బీరయ్య, మల్లేశ్, ఐలయ్య, లక్ష్మయ్య, జంగయ్య, శ్రీశైలం, యాదయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



టీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి